Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 03, 2025 | సంపుటి - 20 | సంచిక 304 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మోడీ స్వదేశీ వస్తు నినాదం

### ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి

### ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు

వారణాసి : భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోడీ తెలిపారు.



2

## కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

- కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృథా చేసిన కెసిఆర్
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు: పిసిసి చీఫ్



2

### మంత్రి కొండా సురేఖకు
## నాంపల్లి కోర్టు షాక్

### కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 2లో

## సామాజిక న్యాయం
# కాంగ్రెస్‌కే సాధ్యం

- దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

**దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు.**

న్యూఢిల్లీ : ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శి స్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడిం చింది. భారత్ నుంచి



ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. 2లో



## లోక్‌సభ ఎన్నికల్లో
# భారీ రిగ్గింగ్

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

న్యూఢిల్లీ : మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. 2లో



### ప్రపంచంతో పోటీ పడాలనే
## స్పోర్ట్స్ పాలసీ

- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి
- యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణిం చాల్సిన అవసరం ఉందన్నారు. 2లో



### బిసి రిజర్వేషన్ల పేరుతో
## కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి
- కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్

హైదరాబాద్ : రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శిం చారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మిగతా 2లో

### రైతలకు అందుబాటులో
## సాంకేతిక పరిజ్ఞానం

- రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం
- వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు
- అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి
- దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం
- అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం
- పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు



రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాలతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారం భించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద వినూత్నంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

ఒంగోలు,ఆగస్ట్2 : రైతుల చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమచేశాయి. 2లో



## 20వ విడత కిసాన్ సమ్మాన్
# నిధి విడుదల

వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

వారణాసి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. 2లో



## అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

- రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ
- సన్నబియ్యంతో ఖజానాపై రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారం
- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేది లేదు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

3

### సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల
# పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రే-టెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు- కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్ మిగతా 2లో



# మోడీ స్వదేశీ వస్తు నినాదం

అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# రైతులకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు- ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు- వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు- చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారం లోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోందన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు.

# అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు.మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు.చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.



# సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

# సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి గ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

సంగారెడ్డి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమిషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్ధంగా 9వ షెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.



# అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు



పెద్దపల్లి : మంథని నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను రాష్ట్ర ఐటీ, మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య ప్రకటనలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నాంది పలికింది. ప్రతి అర్హ కుటుంబం సకాలంలో సన్న బియ్యం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల సుమారు రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని తెలిపారు. అయినప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి గుర్తుచేశారు. 'ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లను ఉపయోగించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతీ నెల రూ. 6 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తున్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. మంథని అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు, త్వరలో మంథనిలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు- చెప్పారు. అదనంగా, 10,200 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేసినట్లు- పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం సంక్షేమం, అభివృద్ధి. మంథనిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా కృతనిశ్చయం అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే ఆలోచన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతి నెల 7వేల కోట్ల వడ్డి కట్టాల్సి వస్తోందన్నారు. అయినప్పటికీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఎంత ఆర్థికభారమైనప్పటికీ ప్రభుత్వం భరించి ప్రజలకు ఒక్కపైసా ఖర్చు లేకుండా రేషన్‌కార్డు ఉన్న కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడిగే వారికి జవాబు చెప్పాల్సిన అవసరం కూడా మీపై ఉన్నదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాది మందికి రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సన్నబియ్యం అందించాలన్న ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. గతపదేళ్లలో ఒక్కసారి కూడా గ్రూప్ ఒన్ పరీక్షలు నిర్వహించ లేదన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ పరీక్షలు నిర్వహించి దాదాపు 65వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. 200 యూనిట్ల కరెంటు- ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పేద వారికి భారం ఎలా తగ్గించాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం ఇప్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు.

## సింగరేణి ఏరియా ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్



యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్): సింగరేణి రామగుండం రెండవ ఏరియా ఉద్యోగులకు ఏరియా యాజమాన్యం శనివారం స్థానిక సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించింది. రామగుండం రెండవ ఏరియా, 11వ గని, ఓ సీపీ.1 ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తూ, క్వార్టర్లు లేని వారికి, చేంజ్ ఆఫ్ క్వార్టర్లు కోరుకునే ఉద్యోగుల కొరకు ఉదయం చేపట్టిన ఈ కౌన్సిలింగ్ ను ఏరియా డీజీఎం పర్సనల్ పి.అరవింద్ రావ్ నిర్వహించారు. ఇక ఈ కౌన్సిలింగ్ లో ఖాళీగా ఉన్న 518 క్వార్టర్లకు గాను, 114 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 48 మంది ఈ కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. ఇక అందులో 42 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఇంకా ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జి. రవీందర్, ఎస్టేట్ అధికారి సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఇఇ (సివిల్) ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్.....!



ఇల్లంతకుంట, ఆగస్టు 2,(ది క్రైమ్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం చింతలకుంటకు చెందిన మాతంగి మనీష్ అనే వ్యక్తి కరీంనగర్ లోని వాటర్ ప్లాంట్లో పనిచేస్తూ మత్తుకి అలవాటు పడి జల్సాలకై డబ్బుల కోసం దురాలోచనతో కరీంనగర్ కు చెందిన ఓ వ్యక్తి నుండి గంజాయి కొని ఇల్లంతకుంటలో విక్రయించేందుకు యత్నించాడు.పక్కా సమాచారంతో స్థానిక పోలీసులు నిందితుడిని పట్టుకొని 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రూరల్ సిఐ మొగిలి, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపారు.

## మహిళలకు ప్రత్యేకంగా జిమ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్...

జమ్మికుంట ఆగస్ట్ 2 (ది క్రైమ్ న్యూస్) : నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహా భాగ్యం అన్న స్థాయిలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందడుగు వేస్తున్నది. అందులో భాగంగానే 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల పక్కన మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అయిదు జిమ్ములను మరమత్తులకు, మహిళలకు ప్రత్యేక జిమ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు ఆమోదించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అయిదు జిమ్ములకు టెండర్లు పిలిచి, వాటి పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్,ఈ ఈ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## లక్ష్యాల సాధనకు ప్రణాళికలు సిద్ధంచేశాం

### సింగరేణి ఏరియా జీఎం బి.వెంకటయ్య.



యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్): ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నప్పటికీ జులై మాసానికి నిర్దేశిత లక్ష్యంలో 108% బొగ్గు ఉత్పత్తిని సాధించగలిగామని సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. శనివారం ఆయన ఏరియాలో జులై మాసానికి సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ (మట్టి) వెలికితీత, బొగ్గు రవాణా వివరాలను వెల్లడించారు. జులై మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పతి లక్ష్యాలు 6,80,500 లక్షల టన్నులకు గాను, 7,31,702 లక్షల టన్నులతో 108%, ఓవర్ బర్డన్ వెలికితీత లక్ష్యం 39,00,000 లక్షల క్యుబిక్ మీటర్లగాను 39,80,550 లక్షల క్యూబిక్ మీటర్లతో 102% వెలికి తీయడం జరిగిందని తెలిపారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పతి లక్ష్యాలలో 19,87,900 లక్షల టన్నులకు గాను, 26,57,533 లక్షల టన్నులను అధిగమించి 134%, అలాగే ఓ వర్ బర్డన్ (మట్టి) వెలికితీత లక్ష్యం 1,97,50,000 క్యుబిక్ మీటర్లగాను, 1,90,92,165 క్యూబిక్ మీటర్లతో 97 శాతానికి చేరుకున్నామన్నారు. అలాగే జూలై మాసంలో ఓసిపి-3 సిహెచ్ పి నుండి 7,17,011 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఈ లెక్కన జూలై మాసంలో కంపనీ లెవెల్లో అత్యదిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించి రామగుండం రెండవ ఏరియాను మొదటి స్థానంలో నిలిపిన ఏరియా ఉద్యోగులందరికి ఆయన ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని 2025-26 ఆర్థిక సంవత్సరములో ముందుగానే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని ఆయన ఏరియా ఉద్యోగులను కోరారు. అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ మాసంలో గైరుహాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించడం జరిగిందని జీఎం వెంకటయ్య వివరించారు.

## "రీ" మెడికల్ బోర్డుతో అందరిని అన్ఫిట్ చేయాలి.

### సింగరేణికి ఐఎన్టీయూసి డిమాండ్



యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్): మెడికల్ బోర్డు కు వెళ్లిన వారందరిని అన్ఫిట్ చేసి, ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరుతూ..ఐఎన్టియూసి నాయకులు శనివారం ఓసీపీ.1 ప్రాజెక్టు యాజమాన్యానికి వినతి పత్రం అందించారు. ఉదయం ప్రాజెక్టు మేనేజర్ రమేష్ ను కలిసిన యూనియన్ నాయకులు జులై మాసం 30, 31, తేదీల్లో నిర్వహించిన మెడికల్ బోర్డులో బోర్డుకు వెళ్లిన ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. వారికి వెంటనే రీ మెడికల్ నిర్వహించి అందర్నీ అన్ఫిట్ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు కు వెళ్లిన 52 మంది ఉద్యోగులకు 9 నెలల పాటు వేతనాలు రాకుండా చేసి, చివరకు కేవలం 5 గురిని మాత్రమే ఇన్వాలిడేషన్ చేసి, చేయడంలో అంతర్యం ఏమిటని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఫలితంగా నేడు ఆ 47 మంది ఉద్యోగులకు అన్యాయంగా ఫిట్ ఫర్ సేమ్ జాబ్ అంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని ఆయన మండిపడ్డారు. 9 నెలలు క్రితమే వారిని ఫిట్ చేసి వాళ్ళ పనులు వాళ్ళకిస్తే 9 నెలల వేతనాలు సుమారుగా 10 నుండి 16 లక్షల రూపాయల వరకు నష్టపోయారని ఆయన దుయ్యబట్టారు. కేవలం ఐదుగురిని మాత్రమే ఇన్వాలీడేషన్ చేయడంలో మర్మమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా 47 మంది ఉద్యోగులను వెంటనే మళ్ళీ మెడికల్ బోర్డు నిర్వహించి అందరినీ అన్ఫిట్ చేయాలని ఐఎన్టియూసి డిమాండ్ చేస్తుందన్నారు. రెండు సంవత్సరాల సర్వీస్ ముందుగా మెడికల్ అన్ఫిట్ కావాలని దరఖాస్తు పెట్టుకున్న ఉద్యోగులకు హైదరాబాదు డాక్టర్లతో, కొత్తగూడెం డాక్టర్లతో కాకుండా ఏ ఏరియా వారికి అదే ఏరియాల ఆసుపత్రుల్లో అన్ఫిట్ చేస్తే ఇక మెడికల్ దందానే ఉండదు కదా అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక గడిచిన ఆర్థిక సంవత్సరం లో సాధించిన లాభాల్లో నుండి 35 శాతం వాటా చెల్లింపు తేదీని వెంటనే ప్రకటించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక వీటితో పాటు మరో 12 సమస్యలపై యూనియన్ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాలు సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సంస్థ సిఎండి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇక యాజమాన్యానికి వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు సలీం, జక్కుల చంద్రయ్య, రవికుమార్, శశి, నాగరాజు, యం.ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరావు, బి.సంపత్, చారి, కుమార్ స్వామి, సమ్మిరెడ్డి, జంజర్ల తిరుపతి, అన్వర్, ఓదెలు, రాయలింగు, రాజేశం, స్వామి ఉన్నారు.

## మంత్రి హెచ్చరికలు బేఖాతరు.... అన్నదాతల ఆందోళన

ఇల్లంతకుంట, ఆగస్టు 2,(ది క్రైమ్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో దంటు గోలీలు కొంటేనే యూరియా




బస్తాలిస్తామంటూ వ్యాపారస్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. యూరియా కృత్రిమ కొరతను సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా,ఇతర ఎరువులతో ముడిపెట్టి అమ్మేందుకు యత్నించినా కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల హెచ్చరికలను మండలంలోని వ్యాపారస్తులు బేఖాతరు చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు స్పందించి దంటు గోలీలకు యూరియా బస్తాలకు ముడిపెడుతూ విక్రయాలు చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకుని తమ ఇబ్బందులు తొలగించాలని మండలంలోని అన్నదాతలు వేడుకుంటున్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



ఎండపల్లి, ఆగస్టు02(ది క్రైమ్ న్యూస్):జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ...పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధులు జాతీయ జెండా సృష్టికర్త ఇతను 1876 ఆగస్ట్ 2న మచిలీపట్నం లో జన్మించారు. ఇతను 1916 లోనే జాతీయ జెండా రూపుదాల్చారు. జాతీయ పతాకం వినువీధులలో ఎగురుతున్నంత కాలం మనకు గుర్తుంటారని తెలిపారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తీవర్ణ పథకాన్ని రూపొందించి మనకి అందించిన గొప్ప మహనీయుడు పింగళి వెంకయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కిరణ్ కుమార్,కిట్టు, రాజేందర్, చంద్రన్న, మల్లేష్, సిఆర్పిఎఫ్ జవాన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఆధార్ సవరణ, నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**ఆధార్ సవరణ, నూతన ఆధార్ కార్డు ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 5 నుంచి 8 వరకు ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం మరియు డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు కావాల్సిన ధృవ పత్రములు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేయబడిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని, ఆధార్ కార్డులో పేరు అక్షరాల సవరణ,పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా పాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిట్ చేసి ఉండాలని,ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ , 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్ పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు లో సవరణలు లేదా కొత్త ఆధార్ కార్డు దరఖాస్తు కొరకు తమ ఒరిజినల్ ధృవ పత్రములు తప్పనిసరిగా తీసుకొని రావాలని, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే ఆధార్ సవరణ మరియు నూతన ఆధార్ కార్డు ను ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆగస్టు 5న 2వ రాష్ట్ర జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్ - జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్

పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : ఆగస్టు 5న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లోని అథ్లెటిక్ గ్రౌండ్ లో 2వ రాష్ట్ర జూనియర్ %ఙ% సబ్ జూనియర్ పారా అథ్లెంటిక్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.వేణు గోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ చాంపియన్షిప్ యువ పారా అథ్లెట్లను తమ ప్రతిభను ప్రదర్శించడానికి పోటీ అనుభవాన్ని పొందడానికి విజయవంతమైన క్రీడా కెరియర్ ను నిర్మించుకోవడానికి ఒక వేదికగా ఉపయోగ పడుతుందని, ఆసక్తి ఉన్న దివ్యాంగులు పారా అథ్లెటిక్స్ చాంపియన్షిప్ లో పాల్గొనాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# సంపాదకీయం

## ఎదురుదాడితో... అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్




### డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటపై ఎఐ దిమ్మతిరిగే సమాధనం

### భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు

న్యూయార్క్,ఆగస్ట్2 : ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ– వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమియా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమి కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' – జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు– ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

## బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

### ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ

అమరావతి,ఆగస్ట్2 : అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు– చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు– చెప్పారు.మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు–డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

## రేపటి వరకూ అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

### ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది దర్శనం

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి శుక్రవారం ప్రకటించారు. పహల్గాం, బల్తాల్ ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరం కావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ

పాట్నా,ఆగస్ట్2 : బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.


## భార్యను చంపి పోలీసులకు క్రైమ్ స్టోరీ చూపించాడు

లక్నో: ప్రియురాలితో కలిసి ఉండేందుకు భార్యను చంపి అనంతరం దారి దోపిడిదారులు దాడి చేయడంతో చనిపోయిందని పోలీసులను నమ్మించాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం రాయ్ బరేలీలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ా% బదౌన్ జిల్లాలో సరన్(38), తన భార్య అమరావతి కలిసి జీవిస్తున్నాడు. సరన్‌కు మన్నత్ అనే ప్రియురాలు ఉంది. మన్నత్‌ను అతడు రహస్యంగా పెళ్లి చేసుకున్నాడు. భర్తతో కలిసి ఉండాలని మన్నత్ బలవంతం చేయడంతో అమరావతిని చంపాలని భర్త నిర్ణయం తీసుకున్నాడు. జులై 30న పూర్ణగిరికి భార్యను తీసుకెళ్లాడు. మోతీపూర్‌లోని తన భావ ఇంటికి భార్యను తీసుకెళ్లి బైక్ తో పాటు పదునైన ఆయుధాన్ని కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి సొంతూరుకు వెళ్తుండగా కంత్రి గ్రామ శివారులో భార్యను చంపేసి అనంతరం ఆమెపై బంగారు ఆభరణాలను, పది వేల రూపాయలను పొదల్లో దాచాడు. అనంతరం తన స్నేహితుడు అనిల్ యాదవ్, భావకు అంబులెన్స్ కావాలని ఫోన్ చేశాడు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. తమపై నలుగురు దుండగులు దాడి చేసి బంగారు ఆభరణాలు, పది వేల రూపాయలు ఎత్తుకెళ్లారని పోలీసులకు భర్త వివరించాడు. దుండగుల ఆనవాళ్లు కనిపించకపోవడంతో పోలీసులు అనుమానంతో భర్తను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించారు. తానే హత్య చేశానని ఒప్పుకున్నాడు. వెంటనే అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్యలో మన్నత్ హస్తం ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.




## త్యాగం.. మహోన్నతం

ఇస్లాంలో ఖుర్బానీ (త్యాగం), బలి దానాల భావన అత్యంత ఉన్నతమైనది. ఈదుల్ అజ్హాను ఖుర్బానీ పండుగ అని కూడా పిలుస్తారు. హజ్రత్ ఇబ్రహీం (అ.స) అసాధారణ త్యాగాలను ఈ పండుగ గుర్తుచేస్తుంది. 'మీరు అమితంగా ప్రేమించే వస్తువులను అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టనంత వరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు. మీరు ఖర్చు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు' అని త్యాగం విలువలను అల్లాహ్ ఖురాన్‌లో (3: 92) వివరించారు. త్యాగనిరతి ఎంత ఎక్కువగా ఉంటే, సత్కార్య ప్రమాణం అంత ఎక్కువగా ఉంటుంది. హజ్రత్ ఇబ్రహీం (అ.స)కు అల్లాహ్ ప్రసన్నత కోసం చూపిన గొప్ప త్యాగనిరతి అల్లాహ్ పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ వల్లనే జనించింది. 'ఆయన నాకు మార్గం చూపుతున్నాడు. నా ఆకలిని తీర్చి నా రోగాలను నయం చేస్తున్నాడు. ఆయనే మృత్యువును కలిగించి మళ్లీ జీవితాన్ని అనుగ్రహిస్తాడు' అని హజ్రత్ ఇబ్రహీం (అ.స) అన్నారు. దేవుడు ఒకే ఒక్కడనే ఏకదైవారాధన సందేశాన్ని ప్రజలకు అందించడానికి హజ్రత్ ఇబ్రహీం (అ.స) తన జీవితాన్ని అంకితం చేశారు. సమాజం వ్యతిరేకించినా, రాజు (నమ్రూద్) మరణ శిక్ష విధించినా ఆయన తన లక్ష్యాన్ని వీడలేదు. తన భార్యను, పసిబిడ్డను చుక్క నీరు లేని నిర్జన లోయలో విడిచి పెట్టాల్సి వచ్చినా చలించలేదు. కన్న కొడుకుని బలి ఇవ్వమని ఆదేశం వచ్చినా వెనుకాడలేదు. ఈ మూడు పరీక్షల్లో విజయం సాధించిన తర్వాతే, అల్లాహ్ ఆయన్ను మానవాళికి నాయకుడిగా చేశాడు. అల్లాహ్ ప్రేమ కోసం సమస్తాన్నీ త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని హజ్రత్ ఇబ్రహీం (అ.స) జీవితం మనకు తెలియజేస్తుంది



ఆధ్యాత్మికం

# పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**ప్రతి కుటుంబానికి నెలకు సగటున 1200 రూపాయల విలువ గల సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నాం**

**వీ హబ్ ఉప కేంద్రం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు**

**మహిళల కోసం మంథని సమీపంలో ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి**

**ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



రామగిరి,ఆగస్టు-02(ది క్రైమ్ న్యూస్):- పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆర్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ,అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డుల జారీ చేయాలని ప్రతిపక్షంలో అనేక సందర్భాలలో ధర్నాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు నూతన రేషన్ కార్డులతో పాటు 50 నుంచి 60 రూపాయల విలువ చేసే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ ద్వారా దొడ్డు బియ్యం సరఫరా చేయడం ద్వారా రీసైక్లింగ్ గుర్రె అక్రమార్కులు మాత్రమే బాగు పడ్డారని, నేడు సన్న బియ్యం సరఫరా పేద ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సగటున నెలకు 1200 రూపాయల విలువ గల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేయాలని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం పెద్ద ఎత్తున ఆదర్శ పాఠశాలలను మన హయాంలో ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వేములవాడ రాజన్న, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి, సమక్క సారలమ్మ జాతర వెళ్లడానికి, రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం సౌకర్యం కల్పించిందని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణించే మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల పైగా జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్ల రూపాయలు మహిళల తరఫున ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. పేద ప్రజల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం డబ్బులను గత ప్రభుత్వం జమ చేయ లేదని మంత్రి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమం మళ్ళీ ప్రారంభించామని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు వీ-హబ్ ఉప కేంద్రం పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద డైయిరీ, పౌల్ట్రీ ఫార్మ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. మహిళలకు మంథని లో కుట్టు మిషన్ శిక్షణ అందిస్తున్నామని, రాబోయే కాలంలో కొన్ని కంపెనీలను ఇక్కడ ఏర్పాటు ప్రతిపాదనలు ఆలోచిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వస్తువుల కల్పన పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టామని అన్నారు. రైతు సోదరులకు ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రైతు భరోసా సొమ్ము విడుదల చేశామని అన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామని, మొదటి సంవత్సరంలో 60 వేల నిరుద్యోగ యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు ఉపాధి కల్పించాలని గతంలో ఎన్నడు లేని విధంగా భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో మొదటి దశలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు ఇల్లు చేరేలా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం నూతనంగా ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని నిరు పేదలకు ప్రభుత్వ భూములను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించే సంకల్పం చేస్తున్నామని అన్నారు. అడవి సోమన పల్లి లో 200 కోట్లు ఖర్చు చేసి కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉండేలా ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత 20 నెలల కాలంలో ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించిన ప్రాధాన్యత పై సంబరాలు చేసుకుంటూ భవిష్యత్తులో మహిళల అభ్యున్నతికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి మహిళా శక్తి సంబరాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా 25 వేల పైగా ప్రజలకు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని, ప్రజలు నేరుగా ప్రజా పాలన కేంద్రాలు, మీ సేవా సెంటర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు రామగిరి, మంథని, ముత్తారం, కమాన్ పూర్ మండలాలకు చెందిన 2389 స్వశక్తి మహిళా సంఘాలకు 2 కోట్ల 37 లక్షల వడ్డీ రాయితీ చెక్కు, సహజంగా మరణించిన 17 మంది సంఘ సభ్యులకు 14 లక్షల 66 వేల 344 రూపాయల లోన్ బీమా చెక్కు, ప్రమాదవశాత్తు మరణించిన ఒక మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు, 385 శివశక్తి మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా మూడు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అంతకుముందు మంథని పట్టణం లో పెట్రోల్ బంక్ ఏరియా ,పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డులో 6 కోట్ల 70 లక్షల రూపాయలతో నెలకొల్పిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను, రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో కల్వచర్ల నుంచి లోంక కేశారం వరకు నిర్మించిన సిసి రోడ్డు ను మంత్రి ప్రారంభించారు.

## ఉచిత కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం

**కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి**



రామగిరి,ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయమని కమాన్పూర్ ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని శివరాం నగర్ లో ఆధ్య కంప్యూటర్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా కంప్యూటర్ బేసిక్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శనివారం ఇనిస్టిట్యూట్ లో ఏర్పాటుచేసిన సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన తిమ్మరాజు వంశీ , హైదరాబాద్ లో కంప్యూటర్ సంస్థను నిర్వహిస్తూనే ఉమ్మడి కమాన్పూర్ రామగిరి మండలాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం అభినందనీయం అన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని ఉద్యోగాలను సాధించాలని ఆకాంక్షించారు. అధ్య కంప్యూటర్ సంస్థ వ్యవస్థాపకులు వంశీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలానే ఉద్దేశంతో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు తమ సంస్థలోనే ఉద్యోగాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆధ్య ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంప్యూటర్ విద్యను అందించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజు ప్రభాకర్ రావుతో పాటు ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ చంద్రకాంత్, ఇన్స్ట్రక్టర్ బండారు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు..

**ఇదీ మంత్రి శ్రీధర్ బాబు నైజం**

**-సిసి రోడ్డు ను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**-హర్షం వ్యక్తం చేసిన**

**తాజా మాజీ సర్పంచ్ ఎండి. మంజూర్**



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత లొంక కేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎండి.మంజూర్ గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా లొంక కేసారం,కల్వచర్ల గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి పనులతో పాటు కల్వచర్ల కమాన్ నుండి లొంక కేసారం వరకు సీసీ రోడ్డును మంజూరు చేయవలసిందిగా కోరారు. ఉమ్మడి కల్వచర్ల గ్రామ ప్రజల కోరిక మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు పనులు చేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని కల్వచర్ల గ్రామానికి సిసి రోడ్డుకు నిధులు కేటాయించారు. సీసీ రోడ్డు పూర్తయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రెండు గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్వచర్లతో పాటు లొంక కేసారం గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనుల కోసం మంత్రి శ్రీధర్ బాబును మళ్ళీ కలవడం జరుగుతుందని మంజూర్ పేర్కొన్నారు.

## దళిత బంధు సాధన సమితి పేరు వాడుకున్న పైరవి దారులను వదిలిపెట్టం...

**దళిత బంధు సాధన సమితి ఇన్చార్జ్ కోలుగూరి సురేష్**



జమ్మికుంట ఆగస్టు2 (ది క్రైమ్న్యూస్) : గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మొదటి విడత ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దళిత బంధు పథకాన్ని కొనసాగించకుండా ఈ పథకాన్ని పట్టించుకోకుండా ఉన్న సందర్భంలో రెండో విడత రావలసిన లబ్ధిదారులు ఎంతమంది నిధులను విడుదల చేయాలని అధికారులను కలుస్తున్న క్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం లోని లబ్ధిదారులందరూ మాకు సహకరించడం జరిగింది ఈ క్రమంలోనే దళిత బంధు సాధన సమితిని స్థాపించి నియోజకవర్గంలోని ప్రతి దళితుల్ని ఏకం చేసి ప్రభుత్వం మీద అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది . ఇలా దళిత బంధు సాధన సమితి అనేకసార్లు ముందస్తు అరెస్టులు ఇంకా ఎన్నో కేసులు చాలా ఇబ్బందులకు గురైన తర్వాత ఈ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న రెండో విడత నిధులను ఇస్తున్నట్లు ఒక ప్రకటన చేసింది ఇది మొదలుకొని చాలా మంది సామాన్య లబ్ధిదారులను మధ్యవర్తిత్వం చేస్తూ మేము కూడా పోరాటం చేసిన వాళ్లమే అంటూ వాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులను సాధన సమితి పేరు చెబుతూ మాకు పని చేయాలంటూ దౌర్జన్యంగా ఇబ్బందులు చేస్తూ ఉన్నారు కాబట్టి ఈ విషయాన్ని అటు లబ్ధిదారులు ఇటు ప్రభుత్వ అధికారులు స్పందించి అలాంటి వ్యక్తులు చేత మోసపోకుండా ఇబ్బంది పడకుండా ఉండాలని దళిత బంధు సాధన సమితి ఒక ప్రకటనలో తెలియజేసింది అదేవిధంగా వీణవంక మండల ఇన్చార్జి అయిన మహంకాళి రమేష్, గాజుల కుమార్ ఆ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక కార్యక్రమాలు సాధన సమితిగా చేయడం జరిగింది అదేవిధంగా జమ్మికుంటలో కోలుగూరి నరేష్, కోడెపాక రక్షిత్ లు ఈ మండలంలోని అన్ని గ్రామ కమిటీలను వేసుకొని సాధన సమితి సభ్యులుగా ఉన్నారు అలాగే ఇల్లంతకుంట మండలంలో రామంచ రాకేష్, ఇనుగాల బిక్షపతి అన్ని గ్రామ కమిటీలను కలుపుకొని అనేక పోరాటాలకు సహకరించిన వ్యక్తులు అదే విధంగా హుజురాబాద్ లో ఆకినపల్లి ఆకాష్, ఉదయ్ లు సాధన సమితి సభ్యులుగా అనేక కార్యక్రమాలు చేసాము కాబట్టి ఇకనుండి సాధన సమితి పేరు చెప్పుకొని ఎవరు ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వారిపై దళిత బంధు సాధన సమితి కఠినమైన చర్యలలో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారులు మరియు ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని దళితబంధు సాధన సమితి కమిటీ తరుపున తెలిపారు.

## వికాస్ పాఠశాలలో ఘనంగా రెయిన్ డే వేడుకలు



తొర్రూరు, ది క్రైమ్ న్యూస్ : వర్షాలు కురిస్తేనే మానవ మనుగడ సాధ్యమని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని వెలికట్ట శివారు వికాస్ హైస్కూల్ లో రెయినీ డే కార్యక్రమం నిర్వహించారు. వరుణుడు కరుణించి వాన కురిపించాలని కోరుతూ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.రంగుల గొడుగులు, రెయిన్ కోట్లు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ... వర్షాలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, వర్షాలు పంటలకు, జంతువులకు, పర్యావరణానికి అవసరమన్నారు. వర్షాలు లేకపోతే వ్యవసాయం దెబ్బతింటుందని, త్రాగునీటికి కొరత ఏర్పడుతుందన్నారు. పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు,వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల ఆర్ఎంపీల అధ్యక్షుడికి సన్మానం



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- రామగిరి మండల ఆర్ఎంపీల,పీఎంపీల నూతన అధ్యక్షుడు బొద్దుల జగదీశ్వర్ అలియాస్ జగన్ ను శనివారం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఘనంగా సన్మానించారు. మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు వాలీబాల్ టీం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మాట్లాడుతూ అందరి సహకారంతో మూడవసారి అధ్యక్షునిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీవీరావు, సూదుల ఐలయ్య, రొడ్డ శ్రీనివాస్, బుడిగే శ్రీధర్,బూర్గు రాజ్, ఏకు.విజయ్, చింతం. కిరణ్,అవునూరి శ్యామ్,కొత్త.మల్లి,భూవనాల పరబ్రహ్మాచారి, దామోదర్ పత్తి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ థామస్ పాఠశాలలో మాక్ పోలింగ్.

**విద్యార్థులలో ఎలక్షన్ జోష్.**

**విద్యార్థులకు ఓటింగ్ పై అవగాహన.**

**ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు.**





జమ్మికుంట ఆగస్టు 2 (ది క్రైమ్ న్యూస్) : సెయింట్ థామస్ పాఠశాలలో శనివారం రోజున మాక్ పోలింగ్ నిర్వహించి, విద్యార్థులకు ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు . విద్యార్థులు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ లో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు దీరారు. నామినేషన్ దాఖలు చేయడం,బ్యాలెట్ పేపర్ ద్వారాఓటు వేయడం, ఓట్లు లెక్కింపు, ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రం జారీ పై అవగాహన కల్పించారు, ఎన్నికలలో స్కూల్ లీడర్ గా 10 వ తరగతి శ్రీ వర్షిత, అసిస్టెంట్ లీడర్ గా 9వ తరగతి సాయి నిఖిల్, స్కూల్ స్పోర్ట్స్ లీడర్ గా పదవ తరగతి అక్షిత్, అసిస్టెంట్ కల్చరల్ లీడర్ గా 9వ తరగతి శ్రీవిద్య ఎన్నికలలో గెలుపొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్%ఒ% ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కోసం మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల లో పోలింగ్ పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పి టి శివానందరెడ్డి మాక్ పోలింగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## “రీ” మెడికల్ బోర్డ్ నిర్వహించండి.

**సింగరేణికి హెచ్ఎంఎస్ డిమాండ్.**



యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్) : జూలై జరిగిన 30,31 న జరిగిన మెడికల్ బోర్డ్ లో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. హయ్యర్ రిఫరల్స్ పేరుతో 9 నెలల పాటు, 52 మంది కార్మికులకు జీతాలు రాకుండా చేసి, కోతపెట్టి చివరకు కేవలం ఐదుగురిని మాత్రమే ఇన్వాలిడేషన్ చేయండంలో ఆంతర్యం ఏమిటనీ ఆయన మెడికల్ బోర్డు అధికారులను ప్రశ్నించారు. ఇక మిగిలిన 47 మంది కార్మికులను అన్యాయంగా ఫిట్ ఫర్ సేమ్ జాబంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని ఆయన నిరసన వ్యక్తం చేశారు. అదే 9 నెలల క్రితమే ఫిట్ చేసినట్లయితే వారి పనులు వారు చేసుకుని, 9 నెలల వేతనాలు 15 నుండి 20 లక్షల రూపాయలు నష్టపోకుండా ఉండేవారని ఆయన అభిప్రాయపడ్డారు. 52 మంది కార్మికులు అదివరకే వారు హయ్యర్ రిఫరల్స్ కు వెళ్ళి వచ్చిన వారిని 9 నెలల పాటు అన్ఫిట్ లో ఉంచి, ఇప్పుడు అందరూ ఫిట్టంటే అర్థమేమిటి, అంటే మీకు బేరం కుదరలేదా? లేదా డబ్బులు ముట్టలేదా? మరి ఎందుకు ఫిట్ చేసిర్రు జవాబు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ వారు నిజంగనే ఫిట్ గా ఉంటే ఆ రోజు ఎందుకు అనలేదు ఇప్పుడెందుకు అంటున్నారంటూ ప్రశ్నించారు. వెంటనే బోర్డుకు వెళ్లిన వారందరికీ రీ మెడికల్ బోర్డ్ నిర్వహించి, అందరినీ అన్ఫిట్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇక ముందు అన్ఫిట్ కొరకు దరఖాస్తులు పెట్టుకున్న వారిని కంపెనీ ఆసుపత్రుల్లోనే ఎక్కడివారినీ అక్కడే మెడికల్ అన్ఫిట్ చేసినట్లయితే మెడికల్ దందా, ఉందని రియాజ్ అభిప్రాయపడ్డారు.

## పిఎం కిసాన్ 20వ విడత నిధుల విడుదల.

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని రైతు వేదికలో ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తర ప్రదేశ్ లోని వారణాసి నుండి దేశవ్యాప్తంగా పీఎం కిసాన్ 20 విడత నిధులు విడుదల చేస్తున్న కార్యక్రమాన్ని దృశ్యశ్రవణ ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించారు. కార్యక్రమంలో ఏఈఓ మౌనిక పుల్లూరి పృథ్వీరాజ్, రెడ్డి శంకర్, భూషణ వేణి సత్యనారాయణ, మ్యాడగోని రమేష్, శనిగరపు రవీందర్, గొడుగు బిక్షపతి, పిట్టల అంజయ్య, అనిల్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మొక్క పర్యావరణ పరిరక్షణకు శ్రీరామ రక్ష

-డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చీటి స్వాతి.



ధర్మారం , ఆగస్టు 2 (ది క్రైమ్ న్యూస్): పర్యావరణ పరిరక్షణకు మొక్కలే శ్రీరామ రక్ష అనీ ప్రతీ ఒక్కరూ మొక్కల సంరక్షణ భాద్యతలు స్వీకరించాలని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్వాతి అన్నారు.ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో శనివారం రోజున యువశక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అమ్మ పేరు మీద ఒక మొక్క' అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వాతి మాట్లాడుతూ పత్తిపాక గ్రామంలో యువత పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించి మొక్కల పెంపకం కొరకు ముందుకు రావటం అభినందనీయమన్నారు. గ్రామంలో ఫారెస్ట్ రేంజ్ లో ఉన్న పత్తి గుట్ట పరిరక్షణకు దోహదపదాలని పిలుపునిచ్చారు. చెట్లు పెంచడం పర్యావరణాన్ని రక్షించిన వాళ్ళు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేచవేని మహేష్ మాట్లాడుతూ స్వాత్రంత్రం వచ్చి 79 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా 79 చెట్లను ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణం లో నాటడం జరిగిందన్నారు. చెట్లు ప్రకృతికి అందం చెట్లను పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయనీ, కాలుష్యం తగ్గించిన వాళ్ళం అవుతామని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, సరిత,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహమ్మద్ అక్తర్ పాషా, పత్తిపాక ప్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం సుజాత, అంగన్వాడి టీచర్ అక్కపెల్లి వినోద,ఉపాధ్యాయులు మరియు ఆశ వర్కర్లు యువశక్తి యూత్ అధ్యక్షులు సోను, కార్యదర్శి చిరు, రాహుల్, ఇర్ఫాన్ యువజన సంఘాల నాయకులు పర్ల లక్ష్మణ్, రాము, శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాల పుట్టినరోజు సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- సెంటినరీ కాలనీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజీరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పేదలకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కొమిరే దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవలమృతి చెందగా నిరుపేదలైన ఆమె కోడలు రాజమ్మ, లక్ష్మీలకు బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి,పింగిలి సంపత్ రెడ్డి,బోయినపల్లి శ్రీకాంత్ రావు, వీరగోని సంతోష్ గౌడ్,నడిపెల్లి ప్రదీప్ రావు,బొడిగ క్రాంతి కుమార్, రాజశేఖర్ రెడ్డి,కిరణ్ కుమార్,చిరంజీవి,గండి శ్రీనివాస్,రాము, మారుతి, సురేందర్రావు, కేశవరావు, ఒర్రె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ బద్దతపై ఢిల్లీ సెమినార్‌లో పాల్గొన్న ఇనుముల..

రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అనుబంధ చట్ట, మానవ హక్కులు, ఆర్టీఐ శాఖ జాతీయ చైర్మన్, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ బద్దతపై జాతీయ సెమినార్ కార్యక్రమంలో మంథని కి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈమేరకు శనివారం న్యూఢిల్లీ లోని విగ్యాన్ భవన్ లో జరిగిన "సాంవిధానిక సవాళ్లు సందర్భాలు మరియు మార్గాలు"అనే అంశంపై జరిగిన దేశవ్యాప్త సెమినార్ లో ముఖ్య అతిధిగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,గౌరవ అతిథిగా రాహుల్ గాంధీ, కె. సి. వేణు గోపాల్, పి. చిదంబరం, తెలంగాణ, కర్ణాటక,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులు ఏ. రేవంత్ రెడ్డి , సిద్ద రామయ్య , సుఖ్వీందర్ సింగ్ సుఖ్ ,జాతీయ నేత ప్రియాంక గాంధీ , కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి. కె. శివ కుమార్ లతో పాటు జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్టం నుండి టీపీసిసి చట్ట, మానవ హక్కులు, ఆర్టీఐ శాఖ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వారి పిలుపు మేరకు తెలంగాణ రాష్టం నుండి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొనగా, మంథని ప్రాంతానికి చెందిన సీనియర్ న్యాయవాది పొన్నం రవీందర్ , సహచర న్యాయవాది నరేష్ రాథోడ్ పాటు పలువురు పాల్గొన్నారు.



# మంథని కవయిత్రికి సినారె సాహిత్య పురస్కారం

## - నేడు హైదరాబాద్‌లో ప్రదానం



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- ప్రముఖ కవయిత్రి అరుణ నారదభట్ల ప్రతిష్ఠాత్మక సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రముఖ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ మహాకవి సినారె కళాపీఠం ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. సినారె 94 వ జయంతి సందర్భంగా ఈనెల 3న (ఆదివారం) ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన అరుణ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆమె ఇప్పటికే రెండు వచన కవితా సంపుటాలను వెలువరించారు. 2016లో ఇన్నాళ్ల మౌనం తర్వాత, 2022లో లోపలి ముసురు పేరుతో కవితా సంపుటాలను ప్రచురించారు. మరో వచన కవితా సంపుటి ముద్రణకు సిద్ధంగా ఉంది. నా అమర్ నాథ్ యాత్ర పేరుతో ఒక ట్రావెలాగ్‌ను ఆమె వెలువరించారు. పద్య రచనలోనూ ఆమెది అందెవేసిన చేయి. 500కు పైగా అంశాలపై ఆమె ఛందోబద్ధ పద్యాలు రచించారు. అనంత ఛందస్సౌరభాలు శీర్షికన వెలువడిన పద్య సంకలనంలో వంద వృత్తాలతో వంద మంది కవుల పద్యాలు ఉండగా వాటిలో అరుణ పద్యాలకూ చోటు దక్కింది. వచన కవిత్వంలో ఆమెది ప్రత్యేకశైలి. ప్రకృతికి సంబంధించిన అంశాలు, తాత్విక, సామాజిక అంశాలు, మానవ సంబంధాలు, టెక్నాలజీ పరుగులో మారుతున్నజీవన విధానాలపై ఆమె లోతైన కవితలు రచిస్తుంటారు. అనేక పత్రికల్లో ఆమె రాసిన కవితలు అచ్చయ్యాయి. అరుణ భర్త ఎం.నారాయణ శర్మ ప్రముఖ సాహిత్య విమర్శకులు. అరుణ సినారె పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సమైక్య సాహితీ సహా పలు సాహితీ సంస్థలు హర్షం ప్రకటించాయి. పురస్కారాలు... అరుణ నారదభట్ల ఇప్పటికే ఎన్నో పురస్కారాలు పొందారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్నారు. 2024లో ఖమ్మం ఈస్తటిక్స్ వారి అవార్డును స్వీకరించారు. అదే సంవత్సరం అక్టోబరులో రొట్టె మాకు రేపు పురస్కారం పొందారు. తాజాగా మహాకవి సినారె కళా పీఠం వారి సినారె సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ తుర్కయాంజల్ లోని బీఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. ప్రఖ్యాత కవులు నందిని సిధారెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి , నేటి నిజం పత్రిక సంపాదకులు భైస దేవదాస్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొననున్నారు. అరుణతో పాటు మరో 12 మందికి కూడా సినారె పురస్కారాలను అందజేయనున్నారు.

# అభివృద్ధి పనులు కోసం మంత్రి శ్రీధర్ బాబుకి వినతి పత్రం అందజేత

మంథని నియోజక వర్గం కేంద్రంలో పలు అభివృద్ధి పనులు చేయుట గురించి.

-సిపిఎం , ప్రజాసంఘాల నాయకులు



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):- గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ పది సంవత్సరాల పాలన కాలంలో మంథని అభివృద్ధికి నోచుకోలేదనీ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు అన్నారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయంలో కొత్తగా జిల్లాలు మండలాలు ఏర్పాటు చేయడం వలన మంథని నియోజక వర్గం అస్థిత్వాన్ని కోల్పోయింది. దీని వలన మంథనిలో ప్రజల కొనుగోలు శక్తి కోల్పోయి చిరు వ్యాపారులు చిన్న బిన్నం అయ్యిపోయారు.మంథని లో వ్యాపారం నడవక వ్యాపారులు చితికి పోతున్నారు. కావున మంథని నియోజక వర్గ కేంద్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుక రావడానికి ఈ క్రింది అభివృద్ధి పనులను నియోజక వర్గ ప్రజల ప్రయోజనాల రీత్యా అందుబాటులోకి తీసుక రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.పలు అంశాలను మంథని నియోజక వర్గంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో మంథని మండలంలో గల కూచిరాజ్ పల్లి, గద్దలపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో అసంపూర్తిగా నిర్మించి నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు అందించాలి. మంథని బస్సు డిపో లో బస్సుల సంఖ్యను పెంచాలి.గోదావరిఖని నుండి మంథనికి, భూపాల్ పల్లి నుండి మంథనికి, కరీంనగర్ నుండి మంథనికి ప్రయాణీకుల ఇబ్బంది దృష్ట్యా బస్సులను నడపాలి. రాత్రి వేలల్లో బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉండడంలేదు. కరీంనగర్, గోదావరిఖని, భుపాలపల్లి నుండి బస్సులను రాత్రి వేళలో, ఉదయం నాలుగు తరువాత వేళలో బస్సులను నడిపే విధంగా చూడాలి. మంథని డిపో, మంథని బస్సు స్టాండ్ ను అన్ని హంగులాలతో అభివృద్ధి చేయాలి. మంథని పట్టణ సుందరీకరణలో భాగంగా బస్సు డిపో నుండి పాత పెట్రోల్ బంక్ వరకు రోడ్ వెడల్పు చేసి ప్రజల రవాణకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలి.మంథని కేంద్రంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సబ్ కలెక్టర్ తో పాటు ఏసీపీ పరిధి స్థాయి అధికారులను ఏర్పాటుకు కృషి చేయాలి.మంథని నియోజక వర్గం కేంద్రంలో సూపర్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలలో పూర్తి స్థాయిలో అధికారులను నియమించాలి. మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది తో పాటు ఎమ్బీబీఎస్ డాక్టర్లను పేషెంట్ లకు అందుబాటులో ఉండే విధంగా ఇబ్బందులు కలగకుండా చూడాలి.మంథని నియోజక వర్గం కేంద్రంలో వెటర్నరి, అగ్రికల్చర్, నర్సింగ్ కళాశాలల యూనివర్సిటీ లను ఏర్పాటు చేయాలి. జిల్లాల పుర్నర్విభజన అనంతరం మంథని నియోజక వర్గం కేంద్రం నుండి తరలి వెళ్ళిన కార్యాలయాలను తిరిగి మంథనికి తీసుకొని రావాలి.మంథని నియోజక వర్గం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని తమరికి పైన పేర్కొన్న అభివృద్ధి చేయాల్సిన పనులను అభివృద్ధి పనులను మంజూరు చేయించి మంథని అభివృద్ధి పథంలోకి తీసుకరావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి, ఇరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి

ఇట్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కమిటీ



తిమ్మాపూర్, ఆగస్టు 2,(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ నగర్ నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కమీషనర్ కు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు.అల్గునూరు,సదాశివపల్లి,రేకుర్తి, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి, పద్మనగర్ వల్లంపహడ్ గ్రామాల్లో ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూముల్లో పాత గ్రామ పంచాయితీ పేరుతో నిర్మాణాలకు అధికారులు ఇంటి నెంబర్లు ఇచ్చారని, సెల్ఫ్ అసెస్మెంట్ దరఖాస్తుకు ఎలాంటి విచారణ చేయకుండా రేకుర్తిలో 1002 ఇళ్ళకు అక్రమంగా నెంబర్లు ఇచ్చారని పత్రికల్లో వచ్చినా అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. విలీన గ్రామాల పాత గ్రామ పంచాయితీ బుక్ లు ఎలా వచ్చాయి, వాటిపై సంతాలు, రబ్బర్ స్టాంపులపై విచారణ చేయకుండా ఇంటి నెంబర్ లు రద్దు చేస్తే పేదలు,అమాయకులు నష్టపోతారని గుర్తుచేస్తూ. అక్రమ ఇంటి నెంబర్ లపై సమగ్ర విచారణ చేసి అధికారులను విధుల నుండి తొలగించాలని లేదంటే అల్ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ముందు ఆందోళన చేస్తామని జిల్లా అధ్యక్షుడు కొమటి రెడ్డి తేజ్ దీప్ రెడ్డి, కార్యదర్శి బండారి శేఖర్ హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి ప్రశాంత్ కుమార్,బద్రి నేత , విద్యార్థి సంగం రాష్ట్ర కన్వీనర్ జావిద్,జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# మంథనిలో నేటి ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోండి

- ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్) : పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ (సోమాజిగూడ) వారి సౌజన్యంతో ఆదివారం మంథని పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను వినియోగించుకోవాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు ప్రభాకర్ తెలిపారు. ఇట్టి మెగా హెల్త్ క్యాంపును రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎముకలు, గైనకాలజీ,గ్యాస్ట్రో, గుండె తో పాటు వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్ల చే పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉచితంగా బిపి, జిఆర్‌బిఎస్, ఇసిజి, బిఎమ్‌డి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.కావున మంథని పట్టణ, మంథని ప్రాంత ప్రజలు పరిసర మండలాల ప్రజలు వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకొని సద్వినియోగపరచుకోవాలని నల్మాసు ప్రభాకర్ కోరారు.

# పారిశుద్ధ్య నిర్వహణ కరువైన మల్లారం పంచాయితీ

- అధికారులకు మాటను బేఖాతర్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి



రామగిరి, ఆగస్టు 02(ది క్రైమ్ న్యూస్):-మంథని మండలం లోని మల్లారం గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ లేక గ్రామంలో పిచ్చి మొక్కలు పెరిగి చెత్త చెదారంతో అస్తవ్యస్తంగా తయారయినది. చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలకు కారణం అవుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లే వ్యాధులు ప్రభలే ప్రమాద అవకాశం పొంచి ఉన్నది. వర్షకాలం ప్రారంభం నుండి ఇప్పటి వరకు చెత్తను తొలగించటం గాని, పిచ్చి మొక్కలను తొలగించటం గాని చేయలేదు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాల్సి ఉన్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మురుగునీటి కాలువలు కూడికలతో నిండిపోయి వర్షపు నీరు రోడ్లపైకి వస్తున్నది. పరిసరాలు అపరిశుభ్రంగా అస్తవ్యస్తంగా తయారయినది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని ఓ పక్క జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చెపుతూనే ఉన్నారు. అయిన వారి మాటను పెడ చెవున పెడుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి. గ్రామ ప్రజలు సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదు. అంతే కాకుండా వారి పై దురుసుగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి కైనా ప్రజల సంక్షేమం దృష్ట్యా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలో భాగంగా గ్రామం లోని చెత్తాచెదారాన్ని తొలగించి వాడలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ శాఖ సేవలపై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట, ఆగస్టు 2,(ది క్రైమ్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు పోలీసు శాఖ విధులు, సేవలపై సమగ్ర అవగాహన కోసం శనివారం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.నిత్యజీవితంలో పోలీసులు అందించే సేవలు, ఎదుర్కొనే సవాళ్లను తెలిపి వివిధ జాగ్రత్తలపై, అనుమానస్పద వ్యక్తుల నుండి భద్రత, హెల్ప్‌లైన్ నంబర్లు తదితర అంశాలను సూచిస్తూ విద్యార్థుల్లో పోలీసులపై విశ్వాసం, బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవగాహన కార్యక్రమం దొహదపడుతుందని ఎస్ఐ శ్రీనివాస్ రావు విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు బిన్సీ, లావణ్య, థేరెస్సా, కానిస్టేబుల్లు ఫసివోద్దీన్, శ్రీనివాస్, బాల్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వజి



## పొడిజుట్టుకు ప్యాకప్!

ప్రస్తుతం చాలామంది 'హెయిర్ స్టయిలింగ్ టూల్స్'ను వాడుతున్నారు. జుట్టును స్ట్రెయిట్‌గా, కర్లీగా.. రకరకాలుగా మార్చేసుకుంటున్నారు. అయితే, ఇలా చేయడం వల్ల జుట్టు అందంగా కనిపించినా.. దీర్ఘకాలంలో సమస్యలు వస్తాయని సౌందర్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెయిర్ స్టయిలింగ్ టూల్స్ నుంచి వెలువడే అధిక వేడి వల్ల కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. వెంట్రుకల చివర్లు చిట్లిపోవడం, పొడిబారిపోవడం, తెగిపోవడం లాంటి సమస్యలు వస్తాయని అంటున్నారు. ఇలా దెబ్బతిన్న జుట్టుకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలంటే.. కొన్ని చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు. పొడి జుట్టు సమస్యను పరిష్కరించడంలో పెరుగు, నూనె సమర్థంగా పనిచేస్తాయి. ఒక గిన్నెలో అరకప్పు పెరుగు, రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె, ఆరు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేసిన తర్వాత.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు బాగా పట్టించాలి. ఆ తర్వాత నెత్తిని ప్లాస్టిక్ లేదా షవర్ క్యాప్‌తో కప్పి ఉంచాలి. 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే.. జుట్టు సున్నితంగా మారుతుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. పొడిబారిన జుట్టుకు మళ్లీ తేమను అందించడంలో కొబ్బరినూనె దివ్యౌషధమే! వెంట్రుకలు కుదుళ్ల నుంచి బలంగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ ఆర్గాన్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె తీసుకోవాలి. ఇందులో ఒక విటమిన్ ఇ క్యాప్సుల్, కొద్దిగా షియా బటర్ వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి.. గంట తర్వాత తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే వేడివల్ల దెబ్బతిన్న జుట్టుకు తేమ అందుతుంది.

## చాట్ జీపీటీ స్టడీ మోడ్

ఉద్యోగులే కాదు.. విద్యార్థులు కూడా చాట్ జీపీటీ వాడేస్తున్నారు. హోంవర్క్ చేయాలన్నా, పరీక్షలకు సిద్ధం కావాలన్నా, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నా చాలామంది దీన్నే ఆశ్రయిస్తున్నారు. అయితే, ఇది జవాబులు నేరుగా ఇవ్వడం వల్ల విద్యార్థులు సొంతంగా ఆలోచించడం తగ్గిపోతుందేమో అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఓపెన్ ఏఐ చాట్ జీపీటీలో ఒక వినూత్నమైన ఫీచర్‌ను తీసుకొచ్చింది. అదే 'స్టడీ మోడ్'. ఇది విద్యార్థులకు నేరుగా జవాబులు ఇవ్వదు. బదులుగా, ప్రశ్నల ద్వారా ఒక్కో అడుగు ముందుకు వేస్తూ, విద్యార్థులు సొంతంగా ఆలోచించి, సమస్యను పరిష్కరించేలా గైడ్ చేస్తుంది. ఓపెన్ ఏఐ చెబుతున్న ప్రకారం.. విద్యార్థులు స్టడీ మోడ్‌తో కేవలం సూచనలు, సలహాలే అందుకుంటారు. అలా వారి అవగాహన పెంచుకుంటూ, పరిష్కారాలు కనుక్కోగలుగుతారు. ఇది విద్యార్థులకు నిజమైన ఇంటరాక్టివ్, ఆకర్షణీయమైన అభ్యాస అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిందని ఓపెన్ ఏఐ నిర్వాహకులు చెబుతున్నారు. అంటే, ఇకపై పిల్లలు కేవలం కాపీ-పేస్ట్ చేయకుండా, నిజంగా నేర్చుకుంటారు అన్నమాట! స్టడీ మోడ్ ఫీచర్ ప్రస్తుతం ఫ్రీ, ప్లస్, ప్రో, టీమ్ ప్లాన్‌లలో లాగిన్ అయిన వినియోగదారులందరికీ అందుబాటులో ఉంది. ఈ సరికొత్త స్టడీ మోడ్ విద్యార్థులకు ఎంతవరకు సాయపడుతుందో, వారి స్కిల్స్‌ను ఏమేరకు పెంచుతుందో చూడాలి!

# బరువు తగ్గే, షుగర్ కంట్రోల్‌లోకి వచ్చే మంచి డైటింగ్ విధానం ఇదే.. ట్రై చెయ్యండి




చాలామంది బరువు తగ్గడానికి కీటో డైట్‌ను ఫాలో చేస్తూ ఉంటారు. కీటో డైట్ అంటే తక్కువ కార్బోహైడ్రేట్లను కలిగి, ఎక్కువ కొవ్వులు మరియు కొంత ప్రోటీన్లను కలిగి ఉన్న ఆహారం. ఇది శరీరానికి శక్తిని ఇవ్వడంతోపాటు మన శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. ఇది కీటోసిస్ అనే ప్రక్రియకు దారితీస్తుంది. సహజంగా కీటో డైట్ బరువు తగ్గడం కంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

కీటో డైట్ తో డయాబెటిస్ కంట్రోల్.. కీటో డైట్ యొక్క ఒక ముఖ్యమైన ప్రయోజనం రక్తంలో చక్కెర నియంత్రణ . కార్బోహైడ్రేట్లను తీసుకోవడం తగ్గించడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి వస్తాయి. ఇది టైప్ 2 మధుమేహం లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్న వారికి ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉండవచ్చు. కీటో డైట్ అనుసరించే అనేక మంది మెరుగైన మానసిక స్పష్టత మరియు దృష్టిని పొందినట్టు చెప్తారు. శక్తికి, మెదడు ఉత్తేజానికి కీటో డైట్.. మన మెదడు కీటోన్లను సమర్థవంతమైన ఇంధన వనరుగా ఉపయోగిస్తుంది. ఇది మెరుగైన జ్ఞాపకశక్తికి దారితీస్తుంది. ఇది మెదడుకు సంబంధించి ఏకాగ్రత సమస్యలను ఎదుర్కొంటున్న వారికి ప్రత్యేకంగా సహాయపడుతుంది.కీటో డైట్ తీసుకోవడం వల్ల మరో ప్రయోజనం శక్తి స్థాయిలు పెరుగుతాయి. శరీరం శక్తి కోసం కొవ్వును కరిగించడానికి అనుకూలంగా మారినప్పుడు, చాలా మంది రోజంతా నిరంతర శక్తి పెరుగుదలను గమనిస్తారు. ఈ ఆరోగ్య సమస్యలకు కీటో డైట్ తో ఉపశమనం ఇది మెరుగైన శారీరక పనితీరును కనబరుస్తుంది. కీటో డైట్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. కీటో డైట్ మన శరీరంలోని మంచి కొలెస్ట్రాల్ అయిన హెచ్డిఎల్ ను పెంచడంతోపాటు, ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గించడం, ట్రై గ్లిజరైడ్స్ ను తగ్గించడం చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. ఆర్థరైటిస్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి శరీరంలో వచ్చే నొప్పులు మంటలను తగ్గించడానికి కీటో డైట్ దోహదం చేస్తుంది. మధుమేహ బాధితులు ఇవి నిర్లక్ష్యం చేస్తే మంచంలోనే జీవితం

కీటో డైట్ పాటించాలంటే వైద్యుల సలహా తప్పనిసరి.. కీటో డైట్ మన ఆకలిని తగ్గిస్తుంది. కేవలం బరువు తగ్గడం మాత్రమే కాదు కీటో డైట్ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో రక్తంలో చక్కెరను నియంత్రించడంతో పాటు శక్తిని అందించడం వంటి ఫలితాలు ఉన్నాయి. మొత్తంగా కీటో డైట్ మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తుంది. అయితే వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడేవారు వైద్య నిపుణుల సలహాలు లేకుండా కీటో డైట్ ను పాటించడం మంచిది కాదు.

# చిత్త వైకల్యాన్ని చిత్తుచేద్దాం!



చిత్త వైకల్యాన్ని సకాలంలో నిర్ధారించడం.. ప్రధాన సవాలుగా మారుతున్నది. మనిషి జ్ఞాపకశక్తిని దెబ్బతీసే ఈ మానసిక రుగ్మత.. చాలా ఆలస్యంగా బయటపడుతున్నది. లక్షణాలు కనిపించినా.. సంపూర్ణంగా నిర్ధారించడానికి సగటున మూడున్నరేండ్ల సమయం పడుతున్నది. 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ జెరియాట్రిక్ సైకియాట్రీ'లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. డైమెన్షియా నిర్ధారణపై 'యూనివర్సిటీ కాలేజ్ లండన్'లోని సైకియాట్రీ విభాగానికి చెందిన పరిశోధకులు తాజాగా ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, చైనాలో ఇంతకుముందే ప్రచురితమైన 13 అధ్యయనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 30,257 మందికి చెందిన డేటాను సమీక్షించారు. ఇందులో భాగంగా.. చిత్త వైకల్యం ప్రపంచవ్యాప్తంగా 57 మిలియన్లకు పైగా ప్రజలను ప్రభావితం చేస్తున్నదని గుర్తించారు. చాలా దేశాలలో రోగ నిర్ధారణ సరిగ్గా జరగడం లేదని చెబుతున్నారు. చిత్త వైకల్యం ప్రారంభ దశలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, పదాలను కనుగొనడంలో ఇబ్బంది, గందరగోళంతోపాటు మానసిక స్థితి, ప్రవర్తనలో మార్పులు కనిపిస్తాయని అధ్యయనకారులు పేర్కొంటున్నారు. చాలామంది ఈ డైమెన్షియా లక్షణాలను సాధారణ వృద్ధాప్య లక్షణాలుగా భావిస్తున్నారనీ, దాంతో వారికి సరైన వైద్యసాయం అందడం లేదని అంటున్నారు. కొందరిలోనైతే.. రోగ నిర్ధారణకు 4.1 ఏళ్లు పట్టవచ్చునని పేర్కొంటున్నారు. దాంతో బాధితులకు మెరుగైన చికిత్స అందించడం ఆలస్యమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని నివారించడానికి.. డైమెన్షియా ప్రారంభ లక్షణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ, చిత్త వైకల్యం ఉన్న వ్యక్తులు, వారి కుటుంబాలు అవసరమైన సహాయం పొందగలిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిఫారసు చేస్తున్నారు. సకాలంలో రోగ నిర్ధారణ చేయడం వల్ల మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

# మార్కెట్

## వృద్ధిరేటుకు ఊచకోతే..! ట్రంప్ టారిఫ్‌లతో దేశ జీడీపీ ప్రగతికి బ్రేకులు

న్యూఢిల్లీ : వాణిజ్య ఒప్పందం కోసం భారత్ మెడలు వంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా విధించిన సుంకాలు.. దేశ జీడీపీ ప్రగతికి ప్రతిబంధకాలేనని మెజారిటీ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై 25 శాతం టారిఫ్‌లుంటాయని ట్రంప్ ప్రకటించిన సంగతి విదితమే. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మొత్తం కొనసాగితే దేశ జీడీపీ ఈసారి 6 శాతం దిగువనే నమోదు కాగలదని ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారిప్పుడు. 20 నుంచి 40 బేసిస్ పాయింట్లు దిగజారవచ్చని అంతా అభిప్రాయపడుతున్నారు. ఏఎన్‌జెడ్ ఎకనామిస్టులు ధీరజ్ నీమ్, సంజయ్ మాథూర్ స్పందిస్తూ.. 'అమెరికా 25 శాతం టారిఫ్‌లు వచ్చే ఏడాది మార్చి 31దాకా అమలైతే భారత జీడీపీ వృద్ధిరేటు 40 బేసిస్ పాయింట్లు క్షీణించవచ్చు' అంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం దేశ జీడీపీ 6.1 శాతంగానే ఉంటుందని వారి అంచనా. దీంతో ట్రంప్ టారిఫ్ దెబ్బకు 5.5 శాతం దరిదాపుల్లోకి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే బార్క్‌లేస్ 30 బేసిస్ పాయింట్లు, నొమురా 20 బేసిస్ పాయింట్లు క్షీణించే వీలుందంటున్నాయి. అలాగే ఫిచ్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం భారత జీడీపీ 6.3 శాతంగానే ఉండొచ్చని అంచనా వేసింది. మునుపు 6.4 శాతంగా ఉన్నది. ఇక పెట్టుబడులకూ ఇబ్బందేనని హెచ్ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు చెప్తున్నారు.



# ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా.. ఎంతంటే..!



అగ్రరాజ్యం అమెరికాకు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లాకు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థలో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ.1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు టెస్లా సంస్థ తెలిపింది.



## అనిల్ అంబానీపై లుకౌట్ నోటీసులు.. ఈ నెల 5న హాజరుకావాలని ఆదేశం

### జారీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

న్యూఢిల్లీ : బ్యాంకుల రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్‌గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీకి గట్టి షాక్ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) లుకౌట్ నోటీసులు జారీ చేసింది. రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి ఈడీ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. లుకౌట్ నోటీసుల కంటే ముందు బ్యాంక్ రుణ ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నెల 5న న్యూఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో కంపెనీకి చెందిన ఇతర ఉన్నతాధికారులకు కూడా త్వరలో సమన్లు జారీ చేసే అవకాశాలున్నట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి.

# శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు.యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్దంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచిది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

# ట్రంప్ వ్యాఖ్యలను పట్టించుకోవద్దు



## అన్నీ తన ఘనతే అని చాటుకునే రకం మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన వ్యాఖ్యలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆ దేశానికి చెందిన మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సంచలన కామెంట్లు చేశారు. ట్రంప్ ఓ కామెడీ పీస్ అని, భారతీయులు అతడ్ని పట్టించు కోవాల్సిన పని లేదని అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆపింది తానేనని ట్రంప్ ప్రచారం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. భారత్, పాకిస్తాన్‌లు కలిసి భోజనం కూడా చేయాలని ట్రంప్ అన్నారు. ట్రంప్ ప్రచారంపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ మాట్లాడుతూ.. ప్రతీ దానికి తానే కారణమని ట్రంప్ గొప్పలు చెప్పుకుంటూ ఉంటాడు. మీరు గనుక ట్రంప్‌ను అడిగితే.. ఒంటి చేత్తో వరల్డ్ కప్ సాధించానంటాడు. ఇంటర్‌నెట్‌ను కనిపెట్టింది తానేనంటాడు. క్యాన్సర్‌ను నయం చేసింది కూడా తానేనంటాడు. ఈ విషయంలో భారతీయులది కూడా అమెరికన్ల పరిస్థితే. భారతీయులు ట్రంప్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పాకిస్తాన్ మీద కూడా ఆయన దారుణమైన కామెంట్లు చేశారు. పాకిస్తాన్‌ను కుక్కతో పోల్చారు. ఇండియా దెబ్బకు పాకిస్తాన్ తోక ముడిచిన కుక్కలా పారిపోయిందని అన్నారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ఆగిపోవటంలో తన పాత్ర ఎంతో ఉందని డొనాల్డ్ ట్రంప్ ప్రతీ చోటా చెప్పుకుని తిరుగుతున్నారు. వీలు చిక్కినప్పుడల్లా యుద్ధం గురించే మాట్లాడు తున్నారని మండిపడ్డారు. మేము అణుయుద్ధాన్ని ఆపాము. లేదంటే అదో దారుణమైన అణు యుద్ధం అయి ఉండేది. యుద్ధం కారణంగా లక్షల మంది ప్రాణాలు పోయి ఉండేవి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబిన్‌లకు నా కృతజ్ఞతలు. గత శనివారం నా కారణంగానే రెండు దేశాల మధ్య యుద్ధం వెంటనే ఆగిపోయింది. రెండు దేశాల దగ్గర చాలా అణు బాంబులు ఉన్నాయి. రెండు దేశాలు యుద్ధం ఆపడానికి మేము ఎంతో సాయం చేశాము. వ్యాపార పరంగా కూడా సాయం చేస్తున్నాము. యుద్ధం ఆపితేనే వ్యాపారం చేస్తామని చెప్పాము. లేదంటే వ్యాపారం చేయము అని స్పష్టం చేశామని అన్నారు. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. రష్యాకు తిరుగులేని సైనిక శక్తి, ఆయుధ సంపద ఉన్నప్పటికీ... పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా అండతో ఉక్రెయిన్ ఎదురొడ్డి నిలబడగలుగుతోంది. రష్యాతో తలపడటానికి అవసరమైన సహాయం కోసం ఉక్రెయిన్ తమ దేశంలోని సహజ వనరులు, ముఖ్యంగా ఖనిజ సంపదపై హక్కులను అమెరికాకు ధారాదత్తం చేయాల్సి వచ్చింది. మరోవైపు రష్యా కూడా పూర్వం ఉన్నట్టుగా ఆర్థికంగా పటిష్ఠంగా లేదు. ఈ క్రమంలో రూబిన్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇంటర్నెట్ కనిపెట్టడం నుంచి క్యాన్సర్‌ను నయం చేసేవరకు అన్నింటికీ క్రెడిట్ తీసుకోవడం ట్రంప్‌నకు అలవాటేనని రూబిన్ ఎద్దేవా చేశారు. డొనాల్డ్ ట్రంప్ ప్రతిదానికీ క్రెడిట్ పొందేందుకు ఇష్టపడతారు. మీరు ఆయన్ను అడిగితే.. ప్రపంచ కప్‌ను గెలుచుకున్నానని, ఇంటర్నెట్ కనుగొన్నానని, క్యాన్సర్‌ను నయం చేశానని చెప్పుకుంటారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో కూడా ఆయన అదే చేస్తున్నారు. ఈ విషయంలో అమెరికన్లలాగానే భారతీయులు ఆయన మాటలు పట్టించుకోవద్దు' అని రూబిన్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భారత్- పాక్‌ల మధ్య వివాదం తలెత్తినప్పుడల్లా అమెరికా తెరవెనుక మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఇరుదేశాల మధ్య శాంతి పక్రియలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియోలు పాలుపంచుకున్నారని కొనియాడారు.

# పాక్ అదుపులో 21 రోజులపాటు నరకం

## కళ్లకు గంతలు కట్టి మాటలతో హింస



న్యూఢిల్లీ : పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం బీఎస్‌ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నప్పుడు ఆయనను నిద్ర పోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిర్బంధంలో ఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్‌లో జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ.. మాటలతో మాత్రం వేధింపులకు గురిచేశారని ఆ వర్గాలు వెల్లడించాయి. కనీసం నిద్ర పోనివ్వలేదని, బ్రష్ చేసుకోవ్వలేదని తెలిపాయి. అలాగే సరిహద్దులో మోహరింపు గురించి, అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్ట్ వివరాలు ఇవ్వాలని ఆ అధికారులు ఒత్తిడి చేశారని తెలుస్తోంది. అయితే బీఎస్‌ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలు అందలేదు. ఇక ఈ ప్రశ్నలన్నీ అడిగిన అధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నారని సమాచారం. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గత నెల 23న గస్తీ నిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు- కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు ఆరు సార్లు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు- భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహమ్మదుల్లాను బీఎస్‌ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీంతో పాకిస్థాన్ పైనా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదల చేసింది. బీఎస్‌ఎఫ్ కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

## నాంపల్లి వద్ద రౌడీషీటర్ దారుణ హత్య

హైదరాబాద్ : నగరంలోని నాంపల్లిలో దారుణం చోటు-చేసుకుంది. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే.. చాంద్రాయణగుట్టకు చెందిన అయాన్ ఖురేషీ ఓ కేసు నిమిత్తం నాంపల్లి కోర్టుకు వచ్చాడు. అనంతరం తిరిగి వెళ్తుండగా ఐదుగురు దుండగులు ఆయన్ను వెంబడించారు. క్యాన్సర్ ఆస్పత్రి వద్ద తొలుత బ్యాట్‌తో దాడి చేశారు. అనంతరం కత్తులతో గొంతు కోసి పొట్టలో పొడిచి చంపారు. హత్యకు ఉపయోగించిన బ్యాట్, కత్తులను ఘటనాస్థలంలోనే వదిలి పరారయ్యారు. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీబీనగర్ పెద్దచెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య

బీబీనగర్ : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పెద్దచెరువులో దూకి ఎయిమ్స్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎయిమ్స్ లో అబిజిత్ జాయ్ అనే విద్యార్థి ఎంబిబిఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం ఉదయం అభిజిత్ చెరువుతో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని చెరువులోని నుంచి బయటకు తీశారు.మృతుడి అభిజిత్ జాయ్ గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# అఫ్జల్‌గంజ్‌లో అగ్నిప్రమాదం






హైదరాబాద్: అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోల్ మసీదు దగ్గరలో మూడు అంతస్తుల భవనంలో భారీగా మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు నాలుగు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం ఇస్తున్నాయి. బ్రాండో స్కై లిఫ్ట్ ద్వారా అందులో చిక్కుకున్న వారిని ఫైర్ సిబ్బంది కాపాడారు. భారీ ల్యాడర్ ద్వారా అందులో చిక్కుకున్న రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ భవనంలో ప్లాస్టిక్ గోదాం ఉండడంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారులు గుర్తించారు. పూర్తి స్థాయిలో మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రామిస్తున్నారు.. సమీపంలో దుకాణాలకు మంటలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గోల్ మసీదు ప్రాంతంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో స్థానికులు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడ్డారు.

# అన్నమయ్య నోట శతకం

తాళ్లపాక అన్నమాచార్యులు అంటే వేలాది కీర్తనలతో వేంకటేశ్వర స్వామిని వినుతించిన సంగతే చాలామందికి తెలుసు. కానీ ఆయన కీర్తనలే కాకుండా శతకాలు, ద్విపదలు ఇలా చాలా రచనలే చేశారు. వాటిలో ఒకటి 'వేంకటేశ్వర శతకం'. అన్నమయ్య తొలిసారిగా తిరుమలను తన పదహారో ఏట దర్శించుకున్నట్టుగా చెబుతారు. తిరుమలకు మెట్లదారిలో సాగుతుండగా మోకాళ్ల ముడుపు దగ్గర ఆయన అలసటతో మైమరిచి నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడు అన్నమయ్య పాదరక్షలు ధరించి ఉన్నాడు. ఆ సమయంలో ఆయనకు కలలో అలమేలు మంగమ్మ దర్శనమిచ్చింది. అలసి సొమ్మసిల్లిన అన్నమయ్యను అమ్మవారు కలలోనే ఊరడించింది. పాదరక్షలు విడిచి కొండను ఎక్కమని సూచించింది. స్వామివారి దివ్యప్రసాదాన్ని తినడానికి ఇచ్చి ఆచార్యుల ఆకలి తీర్చి అంతర్ధానమైంది. ఇంతలో మెలకువ వచ్చిన అన్నమయ్య కలలో జరిగిందానికి కలవరపడ్డాడు. తాను చూసింది నిజమో కాదో అని సంశయించాడు. చివరికి 'వేంకటేశ్వరా!' ముద్రతో ఆశువుగా ఏకంగా ఓ శతకాన్నే చెప్పాడు. ఈ శతకంలో ప్రతి పద్యం చివర వేంకటేశ్వర మకుటమే ఉన్నప్పటికీ దీన్ని అలమేలు మంగకు అంకితమివ్వడం విశేషం. దీనికి నిదర్శనం శతకం చివరి పద్యమైన 'అమ్మకు తాళ్ళపాక ఘనుడన్నడు పద్యశతంబు జెప్పెగో/ కొమ్మని%ా%' అంటూ సంబోధించడంలో వెల్లడవుతుంది.



ఆధ్యాత్మికం

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో అవిసె గింజలు నానబెట్టిన నీరు తాగుతున్నారా..? ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



ఒక గ్లాసు నానబెట్టిన అవిసె గింజల నీటితో మీ రోజును ప్రారంభించడం వల్ల మీ శరీరంపై గొప్ప ప్రభావాలు ఉంటాయని మీకు తెలుసా ? ఇది ఉదయం టీ, కాఫీకి ప్రత్యామ్నాయం. అవిసె గింజలు కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ ,ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలకు గొప్ప మూలం. అవిసె గింజలు అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఖాళీ కడుపుతో నానబెట్టిన అవిసె గింజల నీరు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పీచుతో కూడిన అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడం తోపాటు జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మీ జీర్ణక్రియలో మీకు సమస్యలు ఉంటే ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం ప్రారంభించండి. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయ పడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి ఎందుకంటే వాటిలో ఫైబర్, లిగ్నాన్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ ఆరోగ్యకరమైన జుట్టును ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , బి విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. వాటిలో మంచి కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ప్రోటీన్, లిగ్నన్స్, అవసరమైన కొవ్వు ఆమ్లం ఉంటాయి. అదనంగా ఇది చర్మం చికాకును తగ్గించడంలో, మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. డైటరీ ఫైబర్ అధికంగా ఉండే ఫ్లాక్స్ సీడ్స్ ఇన్సులిన్, బ్లడ్ షుగర్ లెవెల్స్ ను బ్యాలెన్స్ చేయడం ద్వారా మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఫ్లాక్స్ సీడ్స్ నీటిలో డైటరీ ఫైబర్‌లు సాధారణ ప్రేగు కదలికలు, మల విసర్జన, ప్లాస్మా టోటల్, కొలెస్ట్రాల్ తగ్గడం, మెరుగైన కొవ్వు విసర్జనను ప్రోత్సహిస్తుంది. ఇది కొలెస్ట్రాల్, అన్ని కొవ్వుల శోషణను తగ్గిస్తుంది. చివరికి తక్కువ కొలెస్ట్రాల్ ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో అవిసె గింజల నీటిని తాగడం వల్ల మీ కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే తగ్గుతాయి. క్యాన్సర్ రాకుండా సహాయ పడుతుంది. అవిసె గింజలు శరీరంలోని ఈస్ట్రోజెన్‌ల జీవక్రియను మార్చడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో సహాయపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. మీరు కొన్ని అదనపు పౌండ్లను కోల్పోవాలని ప్రయత్నిస్తున్నట్లయితే అవిసె గింజల నీరు మీ కోసం అద్భుతాలు చేస్తుంది. రాత్రంతా నీళ్లలో నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బి, ఉదయం తింటే కడుపు నిండుతుంది. మీరు వాటిని తిన్నప్పుడు మీరు మరింత సంతృప్తి చెందుతారు. ఫైబర్ అధికంగా కలిగి ఉన్న అవిసెగింజల నీటిని తాగటం వల్ల ఆకలిని తగ్గించడంలో, బరువు తగ్గించడంలో సహాయపడతాయి.



# బెల్లం తింటే మీ శరీరంలో ఏమవుతుందో తెలుసా?



మీ రోజు వారి ఆహారంలో బెల్లం చేర్చుకోవడం మంచిదని వైద్యులు అంటున్నారు. బెల్లం పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్‌లను కలిగి ఉంటుంది. ఇవి శరీరంలో ఫ్లూయిడ్ బ్యాలెన్స్ మెయింటెన్ చేయడం, శరీరాన్ని చల్లబరచడం, డీహైడ్రేషన్‌ను నివారించడంలో సహాయపడతాయి. బెల్లం ఒక అద్భుతమైన సహజ స్వీటెనర్. దీనిని చక్కెరకు బదులుగా ఉపయోగించవచ్చు. వాటి వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, పొటాషియం, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, కాపర్ మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. బెల్లం తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత అదుపులో ఉండేందుకు, వేడి వాతావరణంలో శరీరాన్ని చల్లబరిచేందుకు మంచిదని వైద్యులు చెబుతున్నారు. క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యానికి కూడా మంచిది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి రోజూ కాస్త బెల్లం తినటం మంచిది. ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉండే బెల్లం తినడం వల్ల ఐరన్ లోపాన్ని సరిచేసి రక్తహీనతను నివారించవచ్చు. బెల్లం తినడం వల్ల శరీరం డిటాక్స్‌పై అవుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది అన్నవాహిక, ఊపిరితిత్తులు, పేగులను శుభ్రపరచడానికి పనిచేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే బెల్లంను ఆహారంలో చేర్చుకోవడం కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బెల్లం కలిపిన గోరువెచ్చని నీళ్లలో పొటాషియం, సోడియం పుష్కలంగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు తమ ఆహారంలో బెల్లం చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే పొటాషియం ఎలక్ట్రోలైట్‌ను బ్యాలెన్స్ చేస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది. తద్వారా బరువు తగ్గుతారు. అంతేకాదు, వేసవిలో శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల కొంతమందికి మలబద్ధకం సమస్యగా మారుతుంది. బెల్లం మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. వేసవిలో తరచూగా బెల్లం కలిపిన నీటిని తాగటం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇందుకోసం ఒక పెద్ద గ్లాసు నీటిలో చిన్న బెల్లం ముక్కను వేసి కాస్త వేడిచేయాలి. బెల్లం కరిగిన తర్వాత, నీటిని వడకట్టాలి. నీరు చల్లారిన తర్వాత అందులో నిమ్మరసం కలుపుకుని తాగొచ్చు. ఎండలో అలసిపోయినప్పుడు ఈ నీళ్లను ఇంట్లోనే తయారు చేసుకుని తాగటం వల్ల శరీరానికి తక్షణ శక్తి సమకూరుతుంది.. బెల్లంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా ఎక్కువగా ఉంటుంది.

## ఏంటి షుగర్ ఉందని కొబ్బరినీళ్లు తాగడం లేదా..



ఎప్పుడైనా జ్వరం వచ్చినా.. నీరసంగా ఉన్నా కొబ్బరి నీళ్లు తాగితే మంచి రిలీఫ్ ఉంటుంది. సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు చేసే మేలు అంతా ఇంతా కాదు. కోకోనట్ వాటర్‌లో చాలా ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. వేసవి తాపం నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా వేసవిలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ సమస్య నుంచి బయటపడవచ్చు. నిత్యం కొబ్బరినీళ్లు తాగితే ఎన్నో సమస్యలకు గుడ్ బై చెప్పొచ్చు. అదనంగా, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎనర్జీ లెవల్స్ కూడా తక్షణమే పెరుగుతాయి. లేత కొబ్బరి నీరు - అధిక రక్తపోటును తగ్గిస్తుంది: అధిక బీపీ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగితే బీపీ త్వరగా అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. లేత కొబ్బరి నీరు మధుమేహాన్ని నియంత్రించగలదు: మధుమేహం ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదని భావిస్తారు. కొబ్బరి నీళ్లలో నేచురల్ షుగర్ ఉంటుంది కాబట్టి మీరు ఎలాంటి సందేహం లేకుండా కొబ్బరి నీళ్లను తాగవచ్చు. మితంగా తాగితే.. షుగర్ అదుపులో ఉంటుంది. లేత కొబ్బరి నీరు ఒత్తిడిని తగ్గిస్తుంది: ఈ రోజుల్లో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక సమస్యలు, ఇంటి సమస్యలు, ఉద్యోగ సమస్యలు మొదలైన అనేక రకాల సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నారు. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. లేత కొబ్బరి నీరు కాలేయ ఆరోగ్యం: కొబ్బరి నీళ్లను క్రమం తప్పకుండా తాగడం కాలేయానికి చాలా మంచిది. ఇందులోని పోషకాలు కాలేయాన్ని రక్షిస్తాయి. కాలేయ కణాలు చనిపోకుండా నిరోధిస్తాయి. లేత కొబ్బరి నీరు నిత్య యవ్వనం: కొబ్బరి నీళ్లలో వివిధ పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ సమస్యలను నివారించుకోవచ్చు. అంతేకాగ మీరు నిత్యం యవ్వనంగా కనిపిస్తారు. కొబ్బరి నీళ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి వృద్ధాప్యాన్ని నివారిస్తాయి. కొబ్బరి నీళ్లను తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది!.

## గంజి నీరు తాగితే ఘనమైన లాభాలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే వేస్ట్ చేయరు..!

గంజి నీరు అధిక బరువును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. గంజి నీరు మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి గంజి నీళ్లు తాగడం మేలు చేస్తుంది. గంజి నీళ్లలో ఎక్కువ మొత్తంలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇది శరీరంలోని కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గంజి నీటిలో బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. విటమిన్ల లోపం రాకుండా చూసుకోవచ్చు. పిల్లలకు గంజి తాగిస్తే చాలా మంచిది. వారి ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. పసిపిల్లలు పాలు సరిగ్గా తాగకపోతే వారికి కనీసం గంజి నీటిని అయినా తాగించాలి. దాంతో వారికి కావల్సిన ఆహారం అంది శక్తి లభిస్తుంది. పోషణ సరిగ్గా ఉంటుంది. విరేచనాలు అయిన వారు గంజి నీటిని తాగితే వెంటనే విరేచనాలు తగ్గుతాయి. విటమిన్లు, ఇతర యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉన్న గంజి నీరు చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. గంజిలో అల్లాంటన్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. మొటిమలను నివారిస్తాయి. అలాగే ఎమినో యాసిడ్స్ ఉండటం వల్ల..రంధ్రాలను క్లెన్స్ చేసి.. చర్మాన్ని బిగుతుగా మార్చి, కాంప్లెక్షన్ ని పెంచుతుంది. గంజి నీళ్లతో మీ ముఖాన్ని కడుక్కోవడం వల్ల మూసుకుపోయిన రంధ్రాలు తెరుచుకోవడంతోపాటు మొటిమలు రాకుండా ఉంటాయి. ఇది ముఖంపై ఉన్న నల్ల మచ్చలను పోగొట్టి, చర్మం కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. బియ్యం కడిగిన నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే ముఖం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా, గంజి నీరు జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేశ సంరక్షణలో రైస్ వాటర్ ఉపయోగించేందుకు ఒక కప్పు గంజి నీటిలో 20 గ్రాముల మెంతులు అవసరం. రాత్రంతా గంజి నీటిలో మెంతులు నానబెట్టాలి. ఆ మర్నాడు ఉదయం మెంతులను వేరు చేసి గంజిని స్ప్రే బాటిల్ పోసుకుని జుట్టు మీద స్ప్రే చేసుకోవాలి. లేదంటే, ఆ గంజినీటిని మొత్తం తలకు పట్టేలా బాగా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. కేవలం గంజి నీటిని మాత్రమే తలకు అప్లై చేయడం వల్ల కూడా జుట్టు రాలడాన్ని నివారించవచ్చు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.



## ఆహా..భలే మజా..! ఈ తాటి ముంజలు.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



తాటికల్లు తెలియనివారుండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. తాటి ముంజలలో విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది. పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.. పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలస్ట్రాల్ పోయి మంచి కొలస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది.

## సంపూర్ణ ఆరోగ్యానికి పాలు, నెయ్యి, వెన్న ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసా?



మనలో చాలా మంది పాల ఉత్పత్తులు తినడానికి ఇష్టపడరు. కానీ చీజ్ తో పిజ్జా తినడానికి ఇష్టపడతాడు. పిజ్జాతో చీజ్ తినడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. కానీ రోజు వారీ ఆహారంలో పాలు, తక్కవ మొత్తంలో జున్ను వంటి పాల ఉత్పత్తులు తింటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. పాలు పోషకాల గని చాలామందికి తెలుసు. ఈ సూపర్ ఫుడ్ నుంచి జున్ను, పెరుగు, లస్సీ, నెయ్యి, వెన్న వంటి ఆహారాన్ని తయారు చేస్తారు. కానీ నెయ్యి-వెన్న, జున్ను ఎక్కువగా తినడం ప్రమాదకరం. అందుకే ఏ ఆహారం తింటే ఎలాంటి లాభాలు పొందుతారో తెలుసుకోవాలి. అప్పుడే ఆహారం సమతుల్యంగా ఉంటుంది. పాలు అధిక మొత్తంలో ప్రొటీన్లు, కాల్షియం, విటమిన్ బి12, విటమిన్ డి పాలలో ఉంటాయి. ఈ పానీయంలో ఫాస్ఫేట్, పొటాషియం కూడా ఉంటాయి. టీ, కాఫీలలో పాలు కలపడడానికి బదులు.. పాలల్లో పసుపు పొడి కలుపుకుని తాగితే ప్రయోజనాలు పొందవచ్చు. తక్కువ కొవ్వు పాలు తాగేందుకు ప్రయత్నించాలి. చీజ్‌లో ప్రొటీన్, క్యాల్షియం ఉంటాయి. చీజ్‌లో విటమిన్ ఎ, బి12, జింక్ కూడా ఉన్నాయి. ఇంట్లో తయారుచేసిన పిజ్జా, పాస్తా, శాండ్‌విచ్‌లు వంటి ఆహారాలలో చీజ్ కలపవచ్చు. పెరుగు క్యాల్షియం, ప్రొటీన్‌లతో పాటు పెరుగులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. ఈ ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుల్లటి పెరుగు జీర్ణాశయంలోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడుతుంది. ఓట్స్, పండ్లను పుల్లని పెరుగుతో కలిపి తినవచ్చు. లేదా స్మూతీ తయారు చేసి తినవచ్చు. కానీ అందులో చక్కెర జోడించకూడదు. నెయ్యి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నెయ్యిలో అధిక మొత్తంలో కొవ్వు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెకు మేలు చేస్తాయి. ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగవు. వెన్నజి వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. సంతృప్త కొవ్వులు కూడా ఉంటాయి. కాబట్టి తక్కువ మోతాదులో వెన్న తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వంటల్లో వెన్న, నెయ్యిని ఉపయోగించవచ్చు. ఆహారంలో పాల ఉత్పత్తులను వినియోగించడం వల్ల కలిగే అదన ప్రయోజనాలు పాలు, పాల ఉత్పత్తులు ఎముకల ఆరోగ్యాన్ని నిర్మించడంలో సహాయపడతాయి. పాల ఉత్పత్తులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అవి బలమైన, దృఢమైన ఎముకలను నిర్మించడంలో సహాయపడతాయి. పండ్లు, కూరగాయలతో పాటు పాల ఉత్పత్తులను కూడా తప్పరిసరిగా తీసుకోవాలి. ఇది అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. పేగుల ఆరోగ్యానికి ప్రోబయోటిక్స్ అవసరం. పుల్లని పెరుగు నుంచి పోషకాహారం లభిస్తుంది. పుల్లటి పెరుగు తింటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

## సహజంగా శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించే ఆహారాలు ఇవే.. తప్పక తీసుకోండి

నేటి కాలంలో అనేక మంది చిన్న వయసులోనే కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. కొలెస్ట్రాల్ ప్రాథమికంగా ఒక రకమైన లిపిడ్. శరీరానికి అవసరమైన విధులు నిర్వర్తించడానికి ఇది చాలా అవసరం. ఈ కొలెస్ట్రాల్ ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ వంటి హార్మోన్లను తయారు చేయడానికి సహాయపడుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ ఉండటం చాలా ముఖ్యం. అయితే దీని పరిమాణం పెరిగితే మాత్రం ప్రమాదమే. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్ అనే రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ లేదా మొత్తం పెరిగినప్పుడు అనేక సమస్యలు వస్తాయి. ఈ కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని ఆహారాలు తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఈ రోజుల్లో చాలా మంది ఓట్ మీల్ తింటున్నారు. ఇందులో కొలెస్ట్రాల్‌ను కరిగించి నియంత్రించడంలో సహాయపడే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మోనోశాచురేటెడ్ కొవ్వు కూడా ఉంటుంది. అలాగే కొన్ని రకాల పండ్లు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. యాపిల్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి రోజూ యాపిల్స్ తప్పక తినాలి. రెడ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను పూర్తిగా మానుకోవాలి. అవి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. అలాగే, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కేకులు, కుకీలు, పేస్ట్రీలు, జున్ను, నెయ్యి, వెన్న, చీజ్, జామ్ వంటి వాటికి కూడా దూరంగా ఉండాలి. మీగడ పాలు, దానితో చేసిన ఆహారం, నెయ్యి-వెన్న వీలైనంత తక్కువగా తీసుకోవాలి. అలాగే తగినంత నీళ్లు త్రాగాలి. దానితో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి. సరైన ఆహారాల అలవాట్లు సగం జబ్బులను నయం చేస్తుంది.





# ఒత్తయిన జుట్టు కోసం

జుట్టు ఒత్తుగా నిగనిగలాడుతూ ఉండాలని ప్రతిఒక్కరూ ఆశపడతారు. కానీ, నేటి ఉరుకులు పరుగుల జీవితంలో జుట్టుపై శ్రద్ధపెట్టే సమయమెక్కడిదీ? జుట్టు సమస్యలకు ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాలెన్నో. చాలామంది జుట్టురాలడం, చుండ్రు వంటి సమస్యలను తగ్గించుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. హెయిర్ ప్యాక్‌లు, మసాజ్‌లు, రకరకాల చిట్కాలు పాటిస్తారు. ఒత్తయిన జుట్టుకోసం మీరూ ఓసారి ఇలా ట్రై చేయండి.

క్యారెట్: క్యారెట్ వెంట్రుకలను దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. దీనిలో విటమిన్ బీ7 పుష్కలంగా ఉంటుంది. దీన్నే బయోటిన్ అని పిలుస్తారు. ఇది జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే క్యారెట్‌ని ఉపయోగించి తయారుచేసిన హెయిర్‌ప్యాక్‌ని అప్పుడప్పుడూ వేసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందచ్చు. దీనికోసం కొన్ని క్యారెట్ ముక్కలను తీసుకొని నీటిలో వేసి ఉడకబెట్టి మెత్తటి పేస్ట్‌లా తయారుచేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వెంట్రుకలు రాలడాన్ని నియంత్రించి వాటిని దృఢంగా పెరిగేలా చేస్తుంది.

గ్రీన్ టీ: గ్రీన్ టీ తాగడంతో పాటు తలకు ప్యాక్‌లా పట్టించడం వల్ల కూడా జుట్టు రాలే సమస్యను తగ్గించుకోవచ్చు. దీనికోసం నాలుగైదు గ్రీన్ టీ బ్యాగ్‌లను.. అరలీటర్ నీటిలో వేసి వేడి చేయాలి. నీళ్లు చల్లారిన తర్వాత పక్కన పెట్టుకోవాలి. తలస్నానం చేసిన తర్వాత ఈ నీటితో తలను బాగా తడపాలి. పది నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇది మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది.

మందారం హెయిర్ ప్యాక్: ముందుగా మందార పూలను రెండు రోజుల పాటు ఎండలో ఆరబెట్టుకోవాలి. పూలతో పొడి చేసుకోవాలి. ఇప్పుడు మూడు టేబుల్ స్పూన్ల పెరుగులో ఓ టేబుల్ స్పూన్ మందారం పొడిని కలపాలి. ఇందులో రోజ్ మేరీ ఎస్సెన్స్ కూడా కలుపుకోవచ్చు. ఇది పింక్ రంగులోకి మారిన తర్వాత తలకు పట్టించి ఆరిన తర్వాత తలస్నానం చేయాలి.

## స్లిమ్ గా కావాలని చూస్తున్నారా?

# అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు.

కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు

కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది.

బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి

చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు. బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది.

కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం

కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే

మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

# ఓట్స్ అధికంగా తింటే అనర్థాలు.. జాగ్రత్త!

ఓట్స్... చాలామంది ప్రతిరోజూ ఓట్స్ తింటూ ఉంటారు. ఓట్స్ తో మంచి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని భావిస్తారు. ఓట్స్ లో విటమిన్ బి2, విటమిన్ సి, పీచు పదార్థం, పిండి పదార్థాలు, మాంసకృత్తులు ఎక్కువగా ఉంటాయి. ఓట్స్ చాలా మంచి పౌష్టికాహారంగా చెప్పవచ్చు. అతిగా ఓట్స్ తింటే అనర్థాలు ఇక ఓట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అన్నమాట ఎంత వాస్తవమో అతిగా తింటే అనారోగ్యం కూడా వస్తుంది అనే విషయం అంతే వాస్తవం.

ఇక ఓట్స్ తినడం వల్ల కలిగే అనారోగ్యాలు, మన శరీరానికి కలిగే నష్టాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. ఓట్స్ అతిగా తినడం వల్ల అనేక అనారోగ్యాలు వస్తాయి. అధికంగా ఓట్స్ తిన్న వారిలో కొంతమందికి కడుపు ఉబ్బరం మరియు గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. అధికంగా ఓట్స్ తింటే ఆరోగ్య సమస్యలు ఓట్స్ జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. అందుకే ఓట్స్ అధికంగా తినడం మంచిదికాదు.



ఓట్స్ లోని ఫైటిక్ యాసిడ్ క్యాల్షియం ,ఇనుము మరియు జింక్ వంటి కొన్ని ఖనిజాల శోషణను నిరోధిస్తుంది. ఓట్స్ అధికంగా తిన్నవారు మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడతారు. కొంతమందికి ఓట్స్ లో ఉండే ప్రోటీన్ కారణంగా అలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ఓట్స్ పదేపదే తింటే ఇన్ఫెక్షన్స్ ఓట్స్ ను సరిగ్గా శుభ్రం చేయకపోతే, అవి తిన్నవారికి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదు. పోషకాలు బాగా ఉంటాయని అతిగా ఓట్స్ తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఓట్స్ ప్రతిరోజు తీసుకోవడం వల్ల చాలామందిలో కడుపుకు సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఓట్స్ ఎక్కువగా తినడం వల్ల వాటిలో క్యాలరీలు తక్కువగా ఉండటం కారణంగా మన శరీరంలో కూడా క్యాలరీల లోపం ఏర్పడే అవకాశం ఉంది.

మితంగా తింటే ఆరోగ్యం కాబట్టి ఓట్స్ ను తినాలి అని అనుకుంటే ఒక నియమిత పద్ధతిలో తినడం మంచిది. ప్రతిరోజు బ్రేక్ ఫాస్ట్ గా ఓట్స్ మాత్రమే తినడం మంచిది కాదు. ఆరోగ్యానికి మేలు చేకూర్చే ఓట్స్ అధికంగా తింటే కొన్ని దుష్ప్రభావాలు వస్తాయనే విషయాన్ని గుర్తుంచుకొని తదనుగుణంగా మితంగా తింటే మంచిది.

# మార్కెట్

## ఎంటార్‌కు 34 కోట్ల ఆర్డర్

హైదరాబాద్ : రాష్ట్రానికి చెందిన ఎంటార్ టెక్నాలజీ మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. క్లీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల నుంచి రూ.34 కోట్ల విలువైన ఆర్డర్ లభించినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ ఆర్డర్లలో భాగంగా క్లీన్ ఎనర్జీతోపాటు ఏరోస్పేస్ రంగాలకు సంబంధించి ఇంజినీరింగ్ ఉత్పత్తులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా సరఫరా చేయాల్సివుంటుందని కంపెనీ ఎండీ పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లోనే తొమ్మిది యూనిట్లు ఉన్నాయి.

## నిధుల సేకరణలో ఎస్బీఐ

న్యూఢిల్లీ : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) భారీ స్థాయిలో నిధులను సేకరించడానికి సిద్ధమవుతున్నది. ఈ నెల 20న పబ్లిక్ ఆఫర్ లేదా ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ద్వారా 3 బిలియన్ డాలర్లు(రూ.25 వేల కోట్లు) నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. ఈ నిధుల సేకరణకు సంబంధించి బ్యాంక్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నది. దీర్ఘకాలికంగా ఒకేసారి లేదా పలు దఫాలుగా 3 బిలియన్ డాలర్ల నిధులు సేకరించాలని నిర్ణయించింది. బ్యాంక్ షేరు ధర స్వల్పంగా తగ్గి రూ.800 వద్ద ముగిసింది.

# భారత్‌లో యాపిల్ సంస్థను విస్తరించొద్దు..



## టిమ్ కుక్‌కు సూచించిన ట్రంప్

ఖతార్ వేదికగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. భారత్‌లో యాపిల్ సంస్థను విస్తరించొద్దని ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్ కు సూచించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంపే స్వయంగా వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదికను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే తెలిపింది.


అధ్యక్షుడు ట్రంప్ ప్రస్తుతం అరబ్ దేశాల పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా నిన్న ఖతార్‌ను సందర్శించారు. ట్రంప్ కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేసింది. ఈ విందుకు పలువురు సీఈవోలు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ఈ విందుకు హాజరైన యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో ట్రంప్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని టిక్ కుక్‌కు తెలియజేశారు. భారత్‌లో యాపిల్ సంస్థను విస్తరించొద్దని సూచించారు.

'నాకు టిమ్ కుక్‌తో నిన్న చిన్న సమస్య ఎదురైంది. అతడు భారత్‌లో తయారీ కర్మాగారాల నిర్మాణాలు చేపట్టారు. అలా చేయడం నాకు ఇష్టం లేదని చెప్పాను. ఫలితంగా అమెరికాలో ఉత్పత్తి పెంచేందుకు యాపిల్ అంగీకరించింది. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. అక్కడ వ్యాపారం చేయడం చాలా కష్టమని టిమ్ కుక్‌కు వివరించా. భారత్ కోసం ఆలోచించాల్సిన అవసరం లేదు. ఆ దేశం తనను తాను చూసుకోగలదని చెప్పా. నా వల్ల యాపిల్ సంస్థ ఇప్పుడు యూఎస్‌లో 500బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా చైనా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం కారణంగా దిగ్గజ సంస్థ యాపిల్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతోంది. ఇందులో భాగంగానే అమెరికా మార్కెట్లో విక్రయించే ఐఫోన్ల తయారీకి సంబంధించిన పూర్తి అసెంబ్లీని భారత్‌కు తరలించాలని కంపెనీ యోచిస్తోంది. వచ్చే ఏడాది సాధ్యమైనంత తొందరగానే అమెరికా ఫోన్‌లకు సంబంధించిన యాపిల్ ఐఫోన్ అసెంబ్లీ భారత్‌కు తరలించే అవకాశం ఉందని గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి సంస్థలు ఇప్పటికే భారత్‌లో ఐఫోన్ అసెంబ్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని టిమ్ కుక్ ఇటీవల ప్రకటించారు. ఐపాడ్స్, మ్యాక్‌బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటి ఉత్పత్తులను మాత్రం వియత్నాం నుంచి దిగుమతి చేసుకోవాలని యాపిల్ భావిస్తోంది.

# కొనసాగుతున్న క్రెటా హవా

## టాప్-10 మోడళ్లలో తొలిస్థానంలో హ్యుందాయ్ మోడల్

న్యూఢిల్లీ : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ హవా కొనసాగుతున్నది. గత నెలలో దేశవ్యాప్తంగా అమ్ముడైన టాప్-10 మోడళ్లలో మారుతికి చెందిన ఏడు కార్లకు చోటు లభించింది. కానీ, మొదటి స్థానంలో హ్యుందాయ్‌కు చెందిన క్రెటా ఈసారి తొలి స్థానాన్ని దక్కించుకున్నట్టు దేశీయ వాహన తయారీదారుల సంఘం(సియామ్) తాజాగా వెల్లడించింది. టాప్-10 కార్లు, ఎస్‌యూవీలలో 17 వేల యూనిట్లతో క్రెటా తొలి స్థానంలో నిలిచింది. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 15,447 యూనిట్లతో పోలిస్తే 10 శాతం పెరిగాయని తెలిపింది. ఆ తర్వాతి స్థానాల్లో మారుతికి చెందిన డిజైర్, బ్రెజ్జా, ఎర్టిగాలకు చోటు లభించగా..మహీంద్రాకు చెందిన స్కార్పియో ఆ తర్వాతి స్థానం లభించింది. టాప్-10 జాబితాలో టాటా మోటార్స్‌కు చెందిన వాహనాలకు చోటు లభించలేదు. గత నెలలో మొత్తంగా 1.60 లక్షల యూనిట్ల ఎస్‌యూవీలు అమ్ముడయ్యాయి.





## ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్ట్రోమ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.




## చెప్పు తెగుద్ది..అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.









# నా రాముడు ఎప్పటికీ రామ్‌చరణే

### మహావతార్ నరసింహ డైరెక్టర్ అశ్విని కుమార్

హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై మహావతార్ సినెమాటిక్ యూనివర్స్నుంచి వచ్చిన తొలి మైథలాజికల్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచే అద్భుత రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం రెండో వీకెండ్‌లో మరింత కలెక్షన్స్ రాబడుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ పెద్ద ఎత్తున నమోదవుతుండటంతో, సినిమా హాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ విజయం నేపథ్యంలో దర్శకుడు అశ్విన్ కుమార్ కూడా చిత్రానికి మరింత బజ్ తీసుకొచ్చే భాగంగా పోస్ట్-రిలీజ్ ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇకపోతే, తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఈ ఫ్రాంచైజీలో లైవ్ యాక్షన్ ఫిల్మ్ తీసే అవకాశం వస్తే.. అందులో శ్రీరాముడిగా ఎవరిని తీసుకుంటారనే ప్రశ్నకు ఆయన నేరుగా రామ్‌చరణ్ పేరును చెప్పుకొచ్చాడు. నిజానికి సోషల్ మీడియాలో ఇప్పటికే రామ్‌చరణ్‌కి శ్రీరాముడి పాత్రకు భారీ డిమాండ్ ఉంది. డైరెక్టర్ అశ్విన్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వాటికి మరింత అతన్ని ఇచ్చాయి. అయితే, దీనికి కారణం లేకపోలేదు.. ముఖ్యంగా ట్రిపుల్ ఆర్ చిత్రంలో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ చేసిన క్లైమాక్స్ విజువల్స్ చూసిన తర్వాత, అభిమానులు చరణ్ అచ్చం శ్రీరాముడిలా కనిపించారని అనేకమంది అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని ప్రేక్షకులలో కూడా ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను మరింత దగ్గరగా అనిపించారని భావిస్తున్నారు. ఇప్పటికే మహావతార్ సినెమాటిక్ యూనివర్స్‌కు పునాది పడిపోయిన నేపథ్యంలో.. రాబోయే కాలంలో ఇందులో లైవ్ యాక్షన్ ప్రాజెక్ట్స్ కూడా రానున్నాయన్న అంచనాలు ఉన్నాయి. అందులో భాగంగా రామ్‌చరణ్ శ్రీరాముడిగా కనిపించబోతున్నారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. కాకపోతే ఇది ఇప్పట్లో ఖరారయ్యే విషయం కాదు. కానీ, ఈ చర్చ మాత్రం సోషల్ మీడియాలో నాన్‌స్టాప్‌గా నడుస్తోంది. అభిమానుల ఆశలు, దర్శకుడి ఆసక్తికర అభిప్రాయంతో ఈ బజ్ మరింత పెరిగే అవకాశముంది. రాబోయే రోజుల్లో ఈ విషయంపై మరిన్ని అప్‌డేట్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఇకపోతే మహావతార్ నరసింహ సినిమా మరో మైలురాయిని చేరుకుంది. దేశంలోని యానిమేటెడ్ సినిమాల్లో చరిత్ర సృష్టించింది. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమా 8 రోజుల్లోనే రూ.60.5 కోట్లు- వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. 8 రోజుల్లోనే ఈ ఘనతను సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మరోవైపు అమెరికాలోనూ ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిందని అక్కడి నిర్మాణసంస్థ వెల్లడించింది. ఇది డివైన్ బ్లాక్‌బస్టర్ అని పేర్కొంది.




## దూసుకుపోతున్న సైయారా మూవీ

### సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.

## అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

### కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు- ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించు కున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com